بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 5

సంచిక 49

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**03 డిసంబర్ 2020, 17 రబీఉస్సాని 1442, 03 ఫతహ్ 1399.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ
سَنُدۡخِلُہُمۡ جَنّٰتٍ تَجۡرِیۡ مِنۡ تَحۡتِہَا الۡاَنۡہٰرُ
خٰلِدِیۡنَ فِیۡہَاۤ اَبَدًا ؕ وَعۡدَ اللّٰہِ حَقًّا ؕ

అనువాదం: ప్రజలలో విశ్వసించిన వారిని, సత్కార్యములను ఆచరించిన వారిని మేము తప్పకుండా వంట కాలువలు ప్రవహించునట్టి స్వర్గములోకి ప్రవేశింప జేయుదుము. వారు ఎల్లప్పుడు అందులోనే ఉంటారు. ఇది దేవుని స్వచ్ఛమైన వాగ్దానం.

(నిసా: 123)

అంతర్గత పరిశుభ్రతను కోరుకొను వారు బహిర్గత పరిశుభ్రతను పాటించవలెను. ఎందుకనగా ఒక శక్తి ప్రభావం మరొక శక్తిపై, ఒక అంచు మరొక అంచుపై ప్రభావం చూపుతుంది.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

అల్లాహ్ తాలా దానికి రుజ్జ అని పేరు పెట్టినాడు. దైవశిక్షను కూడ రుజ్జ అంటారు. నిఘంటవుకు చెందిన గ్రంథాలలో ఈ విధముగా లిఖించబడి యున్నది. ఒంటె యొక్క తొడలో ఈ జబ్బు ఉంటుంది. అందులో ఒక కీటకం ఉంటుంది. దానిని నఘఫ్ అంటారు. వీటి ద్వారా ఒక ప్రత్యేక విషయం అర్థమవుతుంది. ఒంటెలో ఒకరకమైన తలబిరుసుతనం ఉంటుంది. కావున దీని ద్వారా మనకు తెలియున దేమనగా మానవునిలో కూడ తలబిరుసు తనం ఏర్పడినప్పుడు ఈ భయంకరమైన జబ్బు బహిర్గతమై వ్యాపిస్తుంది........ పైగా ఈ జబ్బు చాలా కాలం వరకు కొనసాగుతూనే ఉంటుంది. కుటుంబ సభ్యులందరిని స్మశానానికి పంపిన తరువాతయే తిరిగి వెళ్ళిపోతుంది. దీని ద్వారా తెలిసిన మరొక విషయమేమనగా, ఈ జబ్బు ఇళ్ళకు ఇళ్ళను ఖాళీ చేస్తుంది, పిల్లలను అనాథలుగా చేస్తుంది, అనేక మంది అమాయక మహిళలను వితంతు వులుగా మారుస్తుంది.

అంతేగాకా రుజ్జ అనే పద భావాన్ని పరిశీలిం చి చూసినచో అందుకు గల కారణంను కూడ మనం తెలసుకోవచ్చును. ఈ జబ్బు అపరిశుభ్రత, దుర్గంధ ప్రాంతాల నుండి బహిర్గతమవుతుంది. అపరిశుభ్రత గల ప్రాంతాలు, సమాదులను తలపించునట్లుగా వెలబోవు గృహాలు మరియు వాటి గోడలు, గాలి వెలుతురు వంటివి ప్రవేశించని గృహాలు మొ॥ ప్రాంతాలలో దుర్గంధపు వాసనతో కూడిన విషపు గాలులు తయారై, దాని ద్వారా ఈ జబ్బు బహిర్గత మవుతుంది. ఖుర్ఆన్ షరీఫ్‌లో కూడ ఈ విషయం ప్రస్తావించబడింది. వర్రుజ్జ ఫఅజుర్ (ముద్దసిర్: 6). అన్ని రకాల దుర్గంధాల నుండి పూర్తి స్థాయిలో దూరం ఉండవలెను. దూరంగా వెళ్ళిపోవడాన్ని హిజర్ అంటారు. దీని ద్వారా తెలియునదేమనగా, అంతర్గత పరిశుభ్రతను కోరుకొను వారు బహిర్గత పరిశుభ్రతను పాటించవలెను. ఎందుకనగా ఒక శక్తి ప్రభావం మరొక శక్తిపై, ఒక అంచు మరొక అంచుపై ప్రభావం చూపుతుంది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 230)

వారు అల్లాహ్ సన్నిధిలో రుకూ చేస్తారు, సజ్దా చేస్తారు, మోకరిల్లుతు అనుగ్రహమును యాచించెదరు,

ముహమ్మద్ రసూలుల్లాహ్ అతనితో నున్న వారు అవిశ్వాసుల పట్ల చాలా కఠినులు, పరస్పరము అపార దయామయులు, వారిని నీవు రుకూ చేయుచు, సాష్టాంగము చేయుచుండగా చూచెదవు. వారు అల్లాహ్‌తోనే అనుగ్రహము, ప్రీతిని యాచింతురు. సాష్టాంగముల ప్రభావము వలన వారి ముఖములపై వాటి గుర్తులుండును. తౌరాత్‌లో నున్న వారి ఉదాహరణ ఇది. బైబిల్‌లో వారి ఉదాహరణ ఇట్లు వివరించబడినది. వారు ఒక పంట చేను వలె నుందురు. అది చిగురించును. తరువాత దానిని గట్టి పరుచును. తరువాత అది లావగును. తనకాడపై నిలబడును. వీటి వలన అవిశ్వాసులకు ఆగ్రహము తెప్పించుటకు వ్యవసాయదారులను సంతోష పెట్టును. వారిలో విశ్వసించి, సత్కర్మలు చేసిన వారితో అల్లాహ్ క్షమాపణ, గొప్ప ప్రతిఫల వాగ్దానము చేసివున్నాడు. (ఫతహ్: 30)

ఈ సూక్తిని వివరిస్తూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మాహుల్లాహు తాలా ఇలా తెల్పినారు.

ఈ సూక్తిలో తెలుపబడినటువంటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాలను వారు కేవలం తమ ఉనికికే పరిమితం చేసుకోకుండా, وَالَّذِیۡنَ مَعَہٗۤ కు కూడ అనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు కూడ అలవర్చుకొనునట్లు చేసినారు. వారి విశిష్ట లక్షణాలలో అన్నిటికన్న ముఖ్యమైనది اَشِدَّآءُ عَلَی الۡکُفَّارِ అని తెలుపడం జరిగింది. అంతమాత్రమున వారు అవిశ్వాసుల పట్ల పాశవికముగా వ్యవహరిస్తారని ఏ మాత్రం ఇక్కడ అర్థం కాదు. ఇక్కడ దీని అర్థం కేవలం అవిశ్వాసం పట్ల వారికి ఉన్నటువంటి (11వ పేజీలోచదువుము).

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

అనువాదం: అల్లాహ్ తాలా మంచిని చెడును రెండింటిని వ్రాసి పెట్టును. ప్రతి ఒక్కరికి స్పష్టముగా తెలియజేయడం కూడ జరిగింది. కావున ఒకవేళ ఎవరైన ఏదేని సత్కార్యము చేయాలని సంకల్పించి మరేదేని కారణంతో చేయలేకున్నను అతనికి ఆ సత్కార్యపు ప్రతిఫలమును పూర్తిగా అందించును. ఒకవేళ అతడు సంకల్పించుకున్న తరువాత ఆ సత్కార్యమును పూర్తి చేసినచో అందుకు ప్రతిఫలముగా అల్లాహ్ తాలా అతనికి 10 నుండి 700 రెట్లు లేదా అంతకన్న ఎక్కువ రెట్లు పుణ్యమును అతని ఖాతాలో జమ చేయును. ఒకవేళ ఎవరైన ఏదేని చెడు చేయాలని తలచి ఆ చెడును తలపెట్ట కుండా ఉన్నచో అతనికి అల్లాహ్ తాలా ఒక సత్కార్యపు పుణ్యఫలమును అందించును, ఆం ఒకవేళ ఎవరైన ఉద్దేశపూర్వకముగా చెడు చేసినచో అతని ఖాతాలో ఒక చెడును వ్రాసి పెట్టును.

(ముస్లిం, కితాబుల్ ఈమాన్).

అనువాదం: దేవున్ని స్మరించువారి ఉదాహరణ, దేవున్ని స్మరించని వారి ఉదాహరణ సజీవులు, నిర్జీవులను పోలినట్లు ఉండును. అనగా స్మరించువారు సజీవులతో సమానం, స్మరించని వారు నిర్జీవులతో సమానం. ముస్లిం కథనములో ఈ విధముగా కూడ గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. దేవుడు ఆరాధింపబడు గృహములు వెలసిల్లినట్లు, దేవుడు ఆరాధింపబడని గృహములు వెలబోయినట్లు పోలి ఉండును.

(బుఖారి కితాబుద్దావత్)

అనువాదం: దేవున్ని వద్ద ఉన్నటు వంటి విలువైన జ్ఞానమును ఆశించువారు ముందుగా తమ హృదయాలలో దేవునికి ఎలాంటి స్థానము ఉన్నదో పరిశీలించుకోవాలి. ఎందుకనగా తన దాసుని హృదయములో తనకు ఉన్న విలువకు అనుకూలముగానే దేవుడు తన దాసునికి కూడ విలువను ప్రసాదించును.

(ఖషీరియా, బాబుజ్జికర్ పుట 111).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

*సంపాదకీయం:*

**ప్రకాశవంతమైన వెలుగును ఫారాన్ కొండలపై ప్రకాశింపజేసెను.**

అల్లాహ్ తాలలా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుగమును అంధాకారము, భ్రష్టాచారములో మునిగిపోవడంను చూసి, ఆపై మార్గభ్రష్టుత్వం, దుర్మార్గపు దట్టమైన మబ్బులు నలువైపుల నుండి కమ్ముకోవడంను గమనించి, ఆ యుగమును అట్టి అంధాకారము నుండి బయటికి తీసుకరావడం కొరకు, మార్గ భ్రష్టుత్వమును సన్మార్గాము, సౌభాగ్యముగా మలుచుట కొరకు ఒక ప్రకాశవంతమైన వెలుగును ఫారాన్ కొండలపై ప్రకాశింపజేసెను. అనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసెను. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 83, ప్రచురణ 2018, ఖాదియాన్)

**ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అరుదైన స్థాయి.** వ ం న దయాళు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచ మంతట వ్యాపించివున్న మానవులందరి ఆధ్యాత్మిక శిక్షణ కోసం అవతరించినారు. అందుకోసమే ఈ ఆధ్యాత్మికత ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో సంవృద్ధిగా యున్నది. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు గల ఈ ప్రత్యేకతను గూర్చియే పవిత్ర ఖుర్ఆన్ మజీద్ అనేక చోట్ల సాక్ష్యమిచ్చినది. అంతేగాకా అల్లాహ్ తాలా విశిష్ట లక్షణాలకు అనుగుణముగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్ట లక్షణాలను కూడ పేర్కొనడం జరిగింది. మా అర్సల్నాక ఇల్లా రహ్మతన్ లిల్ ఆలమీన్. (అన్బియా: 108) మరియు అదే విధముగా ఖుల్ యా అయ్యు హన్నాసు ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఅ. (ఆరాఫ్: 159). అని కూడ తెలుపడం జరిగింది. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఇతర అధ్యాయములను పరిశీలించినచో తెలియునదేమనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా నిరక్షరాసుడని ప్రటకించెను. అందుకు గల కారణం అల్లాహ్ తాలా కాకుండా మరెవరు కూడ హుజూర్ (స)కు గురువు లేకుండెను. అయినా కూడ వారు నిరక్షరాసులు. ... పవిత్ర ఖుర్ఆన్‌ను చూసినచో చాలా ఆశ్చర్యము కల్గును. ఆ నిరక్షరానుడు కేవలం గ్రంథమును, వివేకమును మాత్రమే బోధించకుండా మనస్సును ఎలా పరిశుద్ధి చేసుకోవాలి అనే విషయాన్ని కూడ తెల్పినారు. చివరికి అయ్యదహుం బి రుహిం మిన్‌హు (అల్ ముజాదిలహ్: 23) స్థాయికి చేర్చెను. చూడండి, క్షుణ్ణముగా పరిశీలించండి. పవిత్ర ఖుర్ఆన్ ఎలాంటి కోరిక గల వ్యక్తినైన అతని మజిలీకి చేరుస్తుంది. ప్రతి సన్మార్గపు, సత్యవంతపు దాహం గలవారికి వారి దాహంను తీర్చుతుంది. కాని ఈ వివేకం, విజ్ఞత, సత్యము, తేజస్సులతో కూడిన చెలిమ ఎవరిపై అవతరించినదో ఒక్కసారి ఆలోచించండి?. కేవలం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మాత్రమే. ఒకవైపు వారు నిరక్షరాసుడిగా పిలువ బడుచున్నను మరోవైపు అద్భుతాలు, వస్తవాలు వారి నోటి వెంట జాలువారు చుండెను. ప్రపంచ చరిత్రలో వారికి సాటిగా మరెవ్వరు కనిపించరు. (పుట 104)

**ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాల విశిష్టతలు.**

హుజూర్ సయ్యదుల్ ముర్సలీన్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాల మహిమలలో ఒక మహిమ ఏమిటనగా, ఒక సందర్భమున హుజూర్ (స) ఒక చెట్టు క్రింది నిద్రపోవుచుండిరి. ఏవో అరుపులు, పిలుపులతో వారు (స) నిద్రలో నుండి మేల్కొనిరి. అప్పుడు చూడగా, ఒక ఆటవిక మానవుడు ఖడ్గమును చేతపట్టుకొని హుజూర్ (స) పై కూర్చొనెను. ఆపై అతడు ఓ ముహమ్మద్! (సల్లల్లాహు అలైహి వసల్లం) నా చేతులో నుండి నిన్ను ఎవరు కాపాడుతారు? చెప్పుము అని ప్రశ్నించెను. అందుకు హుజూర్ (స) వారికి లభించినటు వంటి ప్రశాంతత, మనశ్శాంతితో అల్లాహ్ అని సమాధానమిచ్చిరి. హుజూర్ (స) సాధారణ మానవుల వలే ఈ సమాధానమును ఇవ్వలేదు. అల్లాహ్ అను పదం దేవుని స్వీయ నామము. ఆ పదం అన్ని సంపూర్ణ లక్షణాల సమగ్రతను తనలో కల్గియున్నది. కావున ఆ పదం కేవలం నోటితో కాకుండా మనస్ఫూర్తిగా వెలువడింది. అందుకే దాని ప్రభావం హృదయంపై పడింది. దీనినే వైభవోపేతమైన నామమందురు, ఈ నామములోనే గొప్పగొప్ప శుభములు గలవు. కాని అంతటి వైభవోపేతమైన అల్లాహ్ నామము గుర్తులేని వారు ఆ నామముతో ఏ ప్రయోజనం పొందగలరు. మొత్తానికి ఎంతో ప్రభావ వంతముగా హుజూర్ (స) నోటి నుండి అల్లాహ్ అను పదం వెలువడింది. ఫలితముగా ఆ ఆటవిక మానవున్ని భయం ఆవహించింది. చేతులు వణకడం ప్రారంభించెను, ఖడ్గం చేజారి క్రిందపడి పోయెను. అప్పుడు హుజూర్ (స) ఆ ఖడ్గమును పట్టుకొని నా చేతిలో నుండి నిన్ను ఇప్పుడు ఎవరు కాపాడుతారు? చెప్పుము అని ప్రశ్నించిరి. ఆ బలహీన హృదయ ఆటవిక మానవుడు ఎవరి పేరు చెప్పగలడు, అందుకే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఉన్నత లక్షణాల ఆదర్శమును ప్రదర్శించుచుతూ నేను నిన్ను క్షమించి వేస్తున్నాను అని సమాధానమిచ్చిరి. ఆపై ఉపకారమును, వీరత్వమును నానుండి నేర్చుకొనుము అని అతనికి సూచించిరి. ఈ విశిష్ట లక్షణం అతనిపై ఎంతటి ప్రభావంను చూపినదనగా, చివరికి అతడు ముసల్మానుడయ్యెను. (పుట 86)

**అందరి కంటే ఎక్కువ గౌరవం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు గలదు.**

అందరి కంటే ఎక్కువ గౌరవం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు గలదు. ఈ గౌరవ ప్రభావం ఇస్లామీయ ప్రపంచంపై కూడ గలదు. హుజూర్ (స) పౌరుషం వలనే ప్రపంచం మరల పునర్జీవితం పొందినది. అరబ్ దేశంలో వ్యభిచారం, మద్యపానం, యుద్ధాలు కాకుండా మరేమి మిగలలేదు, మానవ హక్కులకు ఎప్పుడో చరమగీతం పాడారు, మానవత్వం, సానుభూతి వంటివి పేరుకు కూడ కనిపించకుండా కనుమరుగైనాయి. దేవుని దాసుల హక్కులను కాలరాయడమే గాకుండా ఏకముగా దేవుని హక్కులపై పూర్తి గాఢాంధకారము వ్యాపించింది. దేవుని విశిష్టతలను రాళ్ళకు, శిలలకు, నక్షత్రాలకు ఆపాదించారు. రకరకాల అన్యారాధన వ్యాపించింది. ప్రపంచంలో బలహీన మానవున్ని, మానవుని జననాంగాలను కూడ పూజించ సాగిరి. ఇలాంటి దుర్లవభరితమైన ఆకారం ఒక సహృదయము గల వ్యక్తి ముందు వచ్చినచో అతడొక భయంకరమైన, అంధాకారమైన, దౌర్భాగ్యభరితమైన, ఒళ్ళు జలకరింప జేయునట్టి దృశ్యంను చూడవలసి వచ్చును. పక్షపాతుడు ఒకవైపు మాత్రమే పడిపోతాడు, కాని ఈ పక్షపాతుడు మాత్రం రెండు వైపుల పడిపోయాడు. విపత్తి పూర్తి స్థాయిలో ప్రపంచంలో వ్యాపించిపోయింది. సముద్రాలలో శాంతి, సామరస్యములు లేవు, భూమండలంపై మనశ్శాంతి, మనస్సుతృప్తి లేదు. ఇలాంటి అంధాకార, వినాశనకర కాలంలో మనం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూసినచో, వారు అవతరించి న్యాయానికి గల రెండు పల్లాలను ఏ విధముగా సమానంగా చేశారో కనిపిస్తుంది. దేవుని హక్కుల పల్లము, దేవుని దాసుని హక్కుల పల్లమును ఏ విధముగా వాటి మూలస్థానములో కేంద్రీకరించారో అర్థమవుతుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలమును మనం పరిశీలన కోణంలో చూసినచో వారి (స) గుణగణాల శక్తి సామర్థం మనకు అర్థమవుతుంది. వ్యతిరేకులు హుజూర్ (స)ను మరియు వారి అనుచరులను ఎన్నో విధాలుగా బాధించారు. కాని అందుకు భిన్నముగా చూసినచో హుజూర్ (స)కు పూర్తి అధికారం, అవకాశం లభించినప్పటికి వ్యతిరేకుతో ఏ విధముగా వ్యవహరించారు అనే పరిస్థితులను చూసినచో మనకు హుజూర్ (స) వైభవం అర్థమ వుతుంది. అబూజహల్ మరియు అతని మిత్రులు హుజూర్ (స) మరియు వారి (స) అనుచరులను ఏ ఏ విషయంలో బాధించకుండా ఉన్నారు?. పేద ముస్లిం మహిళలను రెండు ఒంటెలకు బంధించి ఆ ఒంటెలను రెండు దిశలకు పరుగెత్తించగా, ఆ మహిళలు రెండుగా చీలిపోయేవారు, కేవలం వారు లా ఇలాహ్ ఇల్లల్లాహ్‌ను ఎందుకు విశ్వసించారు అనే ఒకే ఒక్క కారణంతో అలా చేయడం జరిగింది. కాని హుజూర్ (స) ఆ విషయంలో కూడ చాలా ఓర్పు, సహనంను వహించారు. తరువాత కాలంలో మక్కాపై విజయం సాధించి నప్పుడు (12వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

గత జుమా ప్రసంగంలో ముఆజ్ బిన్ జబల్ ప్రస్తావన కొనసాగుచుండెను. నేడు కూడ హజ్రత్ ముఆజ్ ప్రస్తావనయే కొనసాగుతుంది. హజ్రత్ ముఆజ్ చాలా దాన గుణం గలవారు, లేక్కలేనంతగా ఖర్చు చేసేవారు.

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యమన్‌కు ఖాజీగా పంపించారు. అందుకు వారు ప్రజలకు ఖుర్‌ఆన్ మరియు ధార్మిక విషయాలను గూర్చి నేర్పించేవారు, ప్రజల మధ్యలో ఉన్నటు వంటి విభేదాలను పరిష్కరించేవారు.

హజ్రత్ అబూబకర్‌కు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి ప్రేమాభి మనాల వలన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరికి అనుమతి ఇచ్చిన తరువాత దానిని రద్దు చేయుటకు ఇష్టపడలేక పోయారు.

హజ్రత్ ముఆజ్ అప్పులు తీరునంత వరకు అల్లాహ్ తాలా కూడ ఈ విషయంపై వారికి శ్రద్ధను కల్పించలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అప్పులు అన్ని తీరిన తరువాత, ఆర్థికముగా బలపడిన తరువాత ఒక కల ద్వార అల్లాహ్ తాలా స్వయముగా హజ్రత్ ముఆజ్‌కు ఇక నీ ఆస్తులతోనే జీవనం కొనసాగించమనే విషయం వైపు శ్రద్ధను కల్పించాడు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్‌ను యమన్ కొరకు నాయకులుగా నియమించి పంపుచూ యమన్ ప్రజలకు ఈ విధముగా వ్రాసి పంపారు: నిశ్చయముగా నేను మాలో ఉత్తమమైన, విజ్ఞానవంతులైన, ధార్మిక అవగాహన గల వ్యక్తిని నాయకుడిగా నియమించాను. మీరు దైవభీతిని కల్గియుండాలని నేను హితోపదేశం చేస్తున్నాను. కేవలం దైవభీతిని కల్గియుండడమే గాకుండా అనారోగ్యులను పరామర్శించుము, నిరుపేదలు, వింతంతువులకు నిత్యవసర వస్తువులను అందించుము. ఆపన్నహస్తులు, అభాగ్యులతో కలిసి కూర్చుకోవడం, తమ వైపు నుండి ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయాన్ని కల్పించడం, సత్యాన్ని పలుకడం, దైవ కార్యక్రమాలలో ఇతరుల దూషణలకు భయపడకూడదనే విషయాన్ని బోధిస్తున్నాను.

హజ్రత్ ఉమర్ ఇలా అన్నారు. నా ఇంట్లో హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్, హజ్రత్ ముఆజ్ బిన్‌జబల్, సాలిం మౌలా, అబూహుజైఫా, హజ్రత్ ఉజైఫా బిన్ యమాన్, ఉజైఫా బిన్ యమాన్ వంటి గొప్పవారు నా ఇంట్లో జన్మించినచో ఎంత బాగుండునో అని తమ ఆకాంక్షను వెల్లడించారు.

హజ్రత్ మఆజ్ బిన్ జబల్ హిజ్రి 18వ సం॥లో మృతి చెందారు. వారి వయసు గురించి విభిన్న కథనములు గలవు. వాటి ప్రకారము 33,34 లేదా 38 సం॥ల వయసు తెలుపబడెను. హదీసులలో హజ్రత్ మఆజ్ ప్రస్తావించిన హదీసుల సంఖ్య 157 కు చేరినది. వీటిలోని రెండు హదీసులు బుఖారి, ముస్లిం అనగా రెండింటిలో ఒకే విధంగా ప్రస్తావించబడినవి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు అబ్దుల్లాహ్ బిన్ అమర్. హజ్రత్ అబ్దుల్లాహ్ అన్సార్ తెగ ఖజ్రజ్‌లోని బనూ సల్మా శాఖకు చెందినవారు. వారి తండ్రి పేరు అమర్ బిన్ హరామ్ కాగా వారి తల్లి పేరు రబాబ్ బిన్తె ఖైస్. పవిత్ర ప్రవక్త వలస పోకముందు సుమారు 40 సంవత్సరముల క్రితం జన్మించారు. అనగా వలస సందర్భమున వారి వయసు 40 సం॥లు వుండెను.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఉహద్ రోజు అందరికంటే ముందు అమరులైనారని ప్రజలు చెప్పుకునేవారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 30 అక్టోబర్ 2020, (30 ఇఖా 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమా ప్రసంగంలో ముఆజ్ బిన్ జబల్ ప్రస్తావన కొనసాగుచుండెను. నేడు కూడ హజ్రత్ ముఆజ్ ప్రస్తావనయే కొనసాగుతుంది. హజ్రత్ ముఆజ్ చాలా దాన గుణం గలవారు, లేక్కలేనంతగా ఖర్చు చేసేవారు. వీటి వలన వారు కొన్ని సందర్భాలలో అప్పులు కూడ చేసేవారు. అప్పుల వారు అప్పులు తీర్చమని వెంబడించగా కొన్ని రోజుల వరకు వీరు ఇంట్లోనే దాక్కున్నారు. ఇది చూసి ప్రజలు ముఆజ్ నుండి తమ ధనమును తమకు ఇప్పించమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విన్నవించుకున్నారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తి పంపించి హజ్రత్ ముఆజ్‌ను పిలిపించారు. ఆపై ముఆజ్ ఆస్తిని లెక్కించగా, ఆస్తి కంటే అప్పులే ఎక్కువగా ఉన్నాయి. ఆ స్థితిని చూసిన తరువాత హుజూర్ (స) తన అప్పును క్షమించువారిని అల్లాహ్ తాలా కరుణించును అని ప్రకటించగా, కొందరు వారి వారి అప్పులను క్షమించివేశారు. కాని కొందరు మాత్రం ఎలాగైన తమ అప్పును ఇప్పించాలని పట్టుబట్టారు. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పూర్తి ఆస్తిని వారిలో పంపకం చేశారు. అయినా కూడ వారి అప్పు తీరలేదు. అనగా అధికులకు వారిలో అప్పులో ఎక్కువ భాగాన్ని చెల్లించినప్పటికి మిగిలిన భాగాన్ని కూడ చెల్లించాలి అని పట్టుబట్టారు. అందుకు ఆం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఆజ్‌ను వదిలి పెట్టండి, ఇంతకు మించి మీకు ఎక్కువ భాగాలు రాలేవు, ఇచ్చిన దానిని తీసుకవెళ్ళండి అని సర్ది చేసి చెప్పారు. చివరికి హజ్రత్ ముఆజ్‌కు ఏ మాత్రం మిగులనందున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని యమన్‌కు పంపిస్తూ, బహుశా అల్లాహ్ తాలా నీ నష్టాన్ని పూర్తి చేయవచ్చును, నీ అప్పులను తీర్చవచ్చును అని చెప్పారు. ఆ సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్‌కు మరో విషయాన్ని కూడ తెలిపారు: ఓ ముఆజ్! నీకు అప్పులు చాలా ఉన్నాయి. కావున ఒకవేళ ఎవరైన నీకు ఏమైన బహుమానం ఇచ్చినచో దానిని స్వీకరించుము. అందుకు నేను నీకు అనుమతి నిస్తున్నాను. హుజూర్ (స) ఇలా తెల్పినారు: బహుమానములను స్వీకరించుటకు నేను నీకు అనుమతి నిస్తున్నాను. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ముందుగా యమన్‌కు పంపినప్పుడు పరస్పరం బహుమానములు ఇచ్చిపుచ్చుకోవడం వలన ప్రేమాభిమానాలు పెరుగుతాయి. సాధారణముగా కూడ బహుమానములు స్వీకరించడంలో

కూడ ఎలాంటి అభ్యంతరాలు ఉండవని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. వాస్తవానికి వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధిగా వెళ్ళుచున్నందున హుజూర్ (స) ప్రత్యేకించి వారితో ఒకవేళ ప్రజలు మీకు బహుమతులను ఇచ్చినచో వాటిని నీ కొరకు ఖర్చు చేయుటకు అనుమతిని ఇస్తున్నాను అని తెలిపారు. ఎందుకనగా అవి సాధారణముగా బైతుల్ మాల్ కొరకు లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఇవ్వడం జరుగుతుంది.

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ మరల ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని యమన్‌కు పంపిస్తున్నప్పుడు వారికి సూచనలు, సలహాలు ఇవ్వడం కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటకి వచ్చారు. హజ్రత్ ముఆజ్ ఒంటెపై కూర్చొని ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఒంటెతో పాటు కాలినడకన నడుస్తున్నారు. ఆ క్రమంలో సూచనలు, సలహాలు పూర్తి గావించబడిన ఇలా అన్నారు: ఓ ముఆజ్! బహుశా వచ్చె సంవత్సరం నీవు నన్ను కలువక పోవచ్చును. బహుశా నీవు నా మస్జిద్ మరియు నా సమాధి ముందు నుండి వెళ్ళుచుండవచ్చును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇక కలువనని తెలుసుకున్న తరువాత హజ్రత్ ముఆజ్ విపరీతంగా ఏడ్చారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ముఖమును మరో వైపు త్రిప్పుకున్నారు. తమ శుభప్రదమైన ముఖమును మదీనా వైపు త్రిప్పుచు ప్రజలు ఏజాతికి చెందిన వారైన, ఏ ప్రాంతానికి చెందిన వారైన వారిలో నిష్టాపరులే నాకు అత్యంత సన్నిహితులుగా ఉంటారు అని తెలిపారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ముఆజ్ కు వీడుకోలు పలుకుచున్న సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: నీవు తొందరలోనే గ్రంథము ఇవ్వబడిన వారి వద్దకు వెళ్ళేదవు, నీవు వారి వద్దకు వెళ్ళినప్పుడు అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యదైవము లేదని, ముహమ్మద్ (స) అల్లాహ్ సందేశహరుడని సాక్ష్యమివ్వమని తెలియజేయుము. ఒకవేళ వారు ఈ విషయమును స్వీకరించినచో అల్లాహ్ ప్రతి రోజు 5 పర్యాయముల నమాజ్‌లను విధిగావింపజేశాడనే విషయాన్ని కూడ తెలియజేయుము. ఒకవేళ వారు ఈ విషయాన్ని కూడ స్వీకరించినచో అల్లాహ్ వారిపై ధాన ధర్మాలను విధిగావించాడని, సంపన్నుల నుండి సేకరించి, పేదలకు పంచిపెట్టబడును అని తెలియ జేయుము. ఒకవేళ వారు ఈ విషయాన్ని కూడ అంగీకరించినచో జాగ్రత్తా!, వారి శ్రేష్టమైన సంపదను ధానధర్మముగా సేకరించకూడదు, మధ్యస్త సంపదను ధానధరముగా సేకరించవలెను. పీడితుల శపనార్ధల నుండి కాపాడుకొమ్ము, ఎందుకనగా పీడుతుల మరియు అల్లాహ్ మధ్యలో ఎవరు ఉండరు అని ఉదేశించారు.

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యమన్‌కు ఖాజీగా పంపించారు. అందుకు వారు ప్రజలకు ఖుర్ఆన్ మరియు ధార్మిక విషయాలను గూర్చి నేర్పించేవారు, ప్రజల మధ్యలో ఉన్నటు వంటి విభేదాలను పరిష్కరించేవారు. యమన్ ఉన్నటు వంటి జకాత్ సేకరులు జకాత్‌ను సేకరించి హజ్రత్ ముఆజ్ వద్దకు తీసుకవచ్చెవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యమన్ వ్యవహారాలను 5 గురు అనుచరులకు అప్పగించారు. వారు హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్, హజ్రత్ ముహాజిర్ బిన్ ఉమయ్యా, హజ్రత్ జైద్ బిన్ లుబైద్, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్, హజ్రత్ అబూ మూసా అష్ఇలు. ఈ 5గురు అనుచరులు యమన్ పరిపాలన వ్యవహారంలో కీలక బాధ్యతలను పోషించేవారు.

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ ఇలా ఉల్లేఖించారు: రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను యమన్‌కు పంపుచున్నప్పుడు ఇలా తెల్పినారు: ప్రతి ముప్పై ఆవులలో ఒక సంవత్సరపు ఆవును జకాత్‌గా సేకరించుము. ప్రతి 40 ఆవులకు రెండు సంవత్సరముల ఒక ఆవును జకాత్‌గా సేకరించుము. అనగా జకాత్ విధివిధాలను, నిబంధనలను తెల్పుచున్నారు. ప్రతి యువకుడి నుండి ఒక దీనార్‌ను లేదా దాని విలువకు తగిన వస్తువును సేకరించుము. మవాఫ్రాహ్ అనగా ఒక యమన్ వస్త్రము సేకరించుము. మవాఫ్రాహ్ అనునది ఒక వర్గం, వీరు వస్త్రాలను తయారు చేస్తారు. ఆ వస్త్రాలకు మవాఫ్రాహ్ అని పేరుపడింది. ఇది మస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌కు చెందిన కథనము.

అల్లామ్ఇబ్నే ఇస్‌హాఖ్ ఈ విధముగా తెలియజేశారు: హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ కుంటికాలు గలదు. వారు యమన్‌కు వెళ్ళినప్పుడు నమాజ్ చేయించారు. ఆ సమయంలో వారు తమ కాలును ముందుకు చాపుకున్నారు. అనగా కాలు ముందుకు లేదా కుడివైపు చాపుకోవచ్చును. వారికి అనుగుణముగా ఉన్నవైపు చాపుకున్నారు. ఆ దృశ్యాన్ని చూసి ఆ కాలు వైపు ఉన్న ప్రజలు కూడ వారి కాలును కూడ ఆ విధముగానే చాపుకున్నారు. నమాజ్ పూర్తి చేసిన తరువాత హజ్రత్ ముఆజ్ ప్రజలను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. మీరు నన్ను అనుసరించినందుకు చాలా సంతోషంగా ఉంది. కాని ఇకపై నమాజ్‌లో అలా చేయకూడదు. ఎందుకనగా నా కాలుకు నొప్పి ఉన్నందున నేను నమాజ్‌లో నా కాలును అలా చాపాను. ఇక్కడ అర్థమేమనగా, మీరు నా పట్ల చూపిన విధేయత దృక్పథం ఎంతో గొప్పది, గర్వించ దగినది. ఈ విధముగానే విధేయతను ప్రదర్శించాలి. ఇమాం వెనుకాల పూర్తి స్థాయిలో విధేయతను ప్రదర్శించాలి. కాని నమాజ్‌లో నేను తప్పని పరిస్థితిలో అలా నడుచుకున్నాను. అంతేగాని అది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన సున్నత్ లేదా సాంప్రదాయం మాత్రం కాదు. హజ్రత్ ముఆజ్ యమన్ యొక్క బైతుల్ మాల్ ధనముతో వ్యాపారం చేశారు. ఆ వ్యాపారంలో వచ్చిన ధనముతో తన అప్పులను తీర్చుకున్నారు. అల్లాహ్ మార్గంలో సేకరించిన ధనముతో వ్యాపారం చేసిన మొట్టమొదటి వ్యక్తులు వీరు. పైగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతితో బహుమానములను కూడ స్వీకరించే వారు. అలా వారికి ముప్పై మందల గొర్రెలు సమకూరాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి మేరకే వారు ఆ సంపదతో నిశ్చముగా తన అప్పులన్నింటిని తీర్చుకున్నారు. లాభాన్ని చేకూర్చు మేరకే వ్యాపారం చేసేవారు. అందులో వచ్చిన లాభంతో కూడ తన అప్పులను తీర్చుకునేవారు. ఒకవేళ లాభం తీసుకోకున్నను చివరికి వారు ఆ రోజు కూలిని మాత్రము తీసుకునేవారు. వారు తమ కూలిని తీసుకునేవారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అనుమతినిచ్చారు. కావున వారు తమ అప్పును తీర్చుకోవడం కోసం అలా చేసేవారు. ఇదే సరైన విధానం. వచ్చిన లాభం నుండి కొంత భాగాన్ని తీసుకునేవారు కావచ్చును లేదా కూలిని తీసుకునేవారు. ఏది చేసినప్పటికి అది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతితోనే చేసేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత కొంత కాలానికి వారు హజ్‌యాత్రకు మక్కా వచ్చారు. అప్పుడు వారు హజ్రత్ ఉమర్‌ను కలిసారు. ఆ హజ్ యాత్రకు హజ్రత్ ఉమర్‌ను హజ్రత్ అబూబకర్ అమీర్‌గా నియమించారు. అత్తారావియా రోజున హజ్రత్ ఉమర్ మరియు హజ్రత్ ముఆజ్‌లు కలుసుకున్నారు. ఇద్దరు పరస్పరం ఆలింగనం చేసుకున్నారు. ఇరువురు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి పట్ల సంతాపం వ్యక్త చేశారు. ఆపై ఇరువురు నేలపై కూర్చొని సంభాషించుకోసాగారు. అల్ ఇస్తియాబ్‌లో ఈ విధముగా వ్రాయబడింది: ఇది కూడ ఒక చారిత్రాత్మక పుస్తకం. హజ్రత్ ముఆజ్ చాల దానధర్మాలు చేసేవారు. వారి ఈ దాన గుణం వలనే వారి ఆస్తి అంతయు అప్పుల కొరకు ఖర్చుచేయవలసి వచ్చింది. అప్పుడు వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. ఆపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తమ అప్పులను మన్నింపజేయుమని వేడుకున్నారు. ఇంతకు ముందు కూడ ఈ విషయం ప్రస్తావించబడింది. కాని ఇక్కడ కథనము మరొక విధముగా గలదు. ఆ విషయమే ఇక్కడ తెలుపడం జరుగుతుంది. అందుకు హుజూర్ (స) అప్పులు ఇచ్చిన వారితో ముఆజ్ అప్పులు మన్నించండి అని సూచించారు. కాని అప్పుల వారు అందుకు అంగీకరించలేదు. మరల ఇలా పేర్కొనడం జరిగింది. ఒకవేళ ఎవరైన

అప్పులను క్షమించినచో అది కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వ్యక్తిత్వంను చూసి క్షమించివేశారు. అందరి కంటే గొప్ప స్థాయి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిది. హుజూర్ (స) కోరిక మేరకే ఎవరైన వారి అప్పులను మన్నించేవారు లేదా వారు అప్పులు తీర్చుకోవడం కోసం ఆర్థిక సహాయం అందించేవారు. అందువలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ అప్పులను తీర్చడం కోసం వారి ఆస్తులన్నింటిని అమ్మివేశారు. ముందుగా తెల్పినట్లు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పులను క్షమించమని కోరగా, అధికులు క్షమించుటకు నిరాకరించారు. పైగా ఓ రసూలుల్లాహ్! మా అప్పులను మాకు ఇప్పించండి అని విన్నవించుకున్నారు. అందుకే హుజూర్ (స) వారి ఆస్తులను అమ్మివేశారు. ఫలితముగా హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ ఏమి లేనివారైపోయారు. మక్కా విజయం తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్ బిన్ జబల్‌ను యమన్‌లోని కొంత ప్రాంతానికి అమీర్‌గా నియమించి పంపించారు. ఇక్కడ విషయం స్పష్టముగా తెలుస్తుంది. వారిని అమీర్‌గా పంపించారు కావున, వారికి ఒక అమీర్‌గా లభించునట్టి బహుమానములను వారు బైతుల్ మాల్ సంపదగా భావించేవారు. అందుకే వారు ఆ సంపదను ఉపయోగించుకోకుండా కేవలం ఆ సంపదతో వ్యాపారం చేసి వచ్చిన లాభాన్ని మాత్రమే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతితో తమ అప్పులను తీర్చుకుంటూ అక్కడే ఉండేవారు. అలా వారు సంపన్నులైనారు. అప్పటి వరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. ఆ వ్యాపార సమయంలో వారికి చాలా లాభము చేకూరింది. ఆ లాభములో నుండి కొంత మొత్తాన్ని వారు తీసుకునేవారు. ఫలితముగా వారు సంపన్నుసలైనారు. అలా వారు తిరిగి వచ్చినప్పుడు హజ్రత్ ఉమర్ హజ్రత్ అబూబకర్‌తో హజ్రత్ వారిని అనగా ముఆజ్‌ను అక్కడి నుండి పిలిపించండి, వారి అవసరానికి మించిన సంపదను వారి నుండి సేకరించండి అని సలహా ఇచ్చారు. అప్పులు తీర్చుకొనుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అనుమతి నిచ్చారు. ఇప్పుడు వారి అప్పులు తీరిపోయాయి. కావున ఒక సాధారణ మానవుని అవసరాలకు తగిన సంపద ఉండవచ్చును. కాని సంపన్నులుగా ఉండకూడదు. అందుకే వారి అవసరాలకు మించిన సంపదను వారి నుండి తీసుకోగలరని హజ్రత్ ఉమర్ అభిప్రయాపడ్డారు. ఈ వ్యవహారం హజ్రత్ అబూబకర్ ఆధ్వర్యంలోకి వచ్చింది. హజ్రత్ అబూబకర్‌కు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి ప్రేమాభి మనాల వలన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరికి అనుమతి ఇచ్చిన తరువాత దానిని రద్దు చేయుటకు ఇష్టపడలేక పోయారు. కావున వారు హజ్రత్ ముఆజ్‌ను హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపారు. పైగా వ్యాపారం చేయుటకు, అందులో నుండి కొంత భాగాన్ని తీసుకొనుటకు కూడ అనుమతిని ఇచ్చారు. కావున తనకు తానే అప్పగించునంత వరకు నేను వారిని అడ్డుకోలేను అని సమాధానం ఇచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం వారు వెళ్ళారు. బహుమతులు స్వీకరించు అనుమతి కూడ వారికి గలదు. కావున వారు స్వయముగా నాకు అప్పగించనంత వరకు నేను వారి నుండి ఏమి ఆశించను. అందుకు హజ్రత్ ఉమర్ హజ్రత్ ముఆజ్ వద్దకు వెళ్ళారు. హజ్రత్ ఉమర్ కూడ నిబంధనలను ఖచ్చితముగా పాటించేవారు. అందుకే వారు హజ్రత్ ముఆజ్ వద్దకు వెళ్ళారు. ఆపై హజ్రత్ ముఆజ్‌తో ఈ విషయంలో చర్చించారు. అందుకు హజ్రత్ ముఆజ్ వారితో ఇలా అన్నారు: నా అప్పులు తీర్చుకోవడం కోసమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను యమన్‌కు పంపారు. కావున నేను అందులో నుండి ఏమి ఇవ్వలేను. ఇతర కథనాల ద్వార తెలియునదేమనగా ఒకవేళ వారి వద్ద సంపద ప్రోగైనను అది కేవలం కొన్ని రోజుల వరకే ఉండేది. ఎందుకనగా వారు పేదలకు పంచిపెట్టేవారు. వారు ఎలా పంచిపెట్టేవారనే విషయం తదుపరి మరి కొన్ని కథనాల ద్వారా మనకు తెలుస్తుంది. మరొక సందర్భములో హజ్రత్ ముఆజ్ హజ్రత్ ఉమర్ వద్దకు వెళ్ళారు. ఆపై ఇలా అన్నారు: నేను మీ మాటను గౌరవిస్తున్నాను. మీరు చెప్పినట్లే నేను నడుచుకుంటాను. ఎందుకనగా నేను ఒక కలను చూశాను. కొన్ని రోజుల తరువాతనే వెళ్ళి ఉండవచ్చును. ఎందుకనగా ఇక్కడ కలను గూర్చి తెలుపడం జరగుతుంది. మరల ఇలా తెలిపారు: నేను నీళ్ళలో మునిగి పోతున్నాను. ఆ సమయంలో మీరు అనగా హజ్రత్ ఉమర్ నన్ను కాపాడారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వెళ్ళారు. జరిగిన వృత్తాంతం మొత్తంను వారికి తెలియజేశారు. ఆపై మీ వద్ద నేను ఏ విషయాన్ని దాచడం లేదని ప్రమాణం చేశారు. నేను ఏ విధముగా తీసుకున్నాను, ఎంత తీసుకున్నాను అన్ని వివరముగా తెల్పుతాను. ప్రతి నా వద్ద లేక్క ఉన్నది. అందుకు హజ్రత్ అబూబకర్ మంచింది!. నీవు నాకు అన్ని వివరముగా చెప్పావు. నాకు లెక్కలు చూపించుటకు సిద్ధముగా ఉన్నావు. కాని నేను నీ నుండి తీసుకొనుటకు ఏ మాత్రం సిద్ధముగా లేను. వాటన్నింటిని నేను కూడ నీకు బహుమానంగానే ఇస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ కూడ అక్కడే ఉన్నారు. కావున వర్తమాన ఖలీఫా గారు వారి నుండి తీసుకొనుటకు సిద్ధముగా లేకపోవడమే గాకుండా , ఉన్నదానిని కూడ బహుకరిస్తున్న నిర్ణయంను విన్న తరువాత హజ్రత్ ఉమర్ కూడ ఇది చాలా మంచి నిర్ణయం. కావున దీనిని నీవు పూర్తి విధేయతతో స్వీకరించుము అని హజ్రత్ ఉమర్ హజ్రత్ ముఆజ్‌కు సూచించారు. వారు ఎందుకు తీసుకుంటున్నారు అని హజ్రత్ ఉమర్ ఎన్నడు ఆలోచించలేదు. కేవలం వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ఆ ధనమును సేకరించ వచ్చునా? లేదా? స్వఖర్చుల కోసం ఖర్చు చేయవచ్చునా? లేదా? అనే విషయంలో వర్తమాన ఖలీఫా అభిష్టము కూడ ఉండాలని ఆశించారు. వారి నుండి సేకరించాలని హజ్రత్ ఉమర్ ముందుగా పట్టుబట్టే వారు. కాని హజ్రత్ అబూబకర్ నేను తీసుకోను, వారికి బహుమానంగానే ఇస్తాను అని నిర్ణయించినప్పుడు హజ్రత్ ఉమర్ వద్ద ఎలాంటి కారణం లేకుండెను. అందుకు వారు మౌనంగా మీరు చేసిన తీర్మాణం చాలా మంచింది. ఈ తీర్మాణం వలన అన్ని రకాల సమస్యలు పరిష్కారించబడుతాయి అని చెప్పారు. ఈ ఇక్కడ పూర్తి వివరముగా తెలుపడం జరిగింది. హజ్రత్ ముఆజ్ అప్పులు తీరునంత వరకు అల్లాహ్ తాలా కూడ ఈ విషయంపై వారికి శ్రద్ధను కల్పించలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అప్పులు అన్ని తీరిన తరువాత, ఆర్థికముగా బలపడిన తరువాత ఒక కల ద్వార అల్లాహ్ తాలా స్వయముగా హజ్రత్ ముఆజ్‌కు ఇక నీ ఆస్తులతోనే జీవనం కొనసాగించమనే విషయం వైపు శ్రద్ధను కల్పించాడు. కావున ఇకపై వారు ఒక అమీర్‌గా బహుమానములను స్వీకరించలేరు, బైతుల్ మాల్ నుండి కూడ తమ కోసం ఖర్చు చేసుకోకూడదు. ఆ తరువాత వారు యమన్‌లో చాలా కాలం జీవించలేదు. మొత్తానికి ఇది సంక్షిప్తమైన కథనము.

హజ్రత్ ముఆజ్ ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్‌ను యమన్ పంపుతూ ఒకవేళ ఏదేని సమస్య మీ ముందుకు వచ్చినచో దానిని ఎలా పరిష్కరించగలరు? అని ప్రశ్నించగా, నేను అల్లాహ్ గ్రంథమును అనుసరించి తీర్మాణం చేయుదును అని వారు సమాధానం ఇచ్చారు. అందుకు ఒకవేళ దైవ గ్రంథములో అట్టి సమస్యకు పరిష్కారం లభించనిచో ఏమి చేయుదువు? అని ప్రశ్నించగా, అందుకు వారు అల్లాహ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయంను అనుసరించి తీర్మాణం చేయుదును అని మరల వారు సమాధానం ఇచ్చారు. ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయంలో కూడ పరిష్కారం లభించనిచో ఏమి చేయుదువు? అని ప్రశ్నించగా, ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చెదను, అందులో నేను ఎలాంటి పక్షపాత దోరణిని ప్రదర్శించను అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ముఆజ్ మరల ఇలా తెల్పినారు: ఈ సమాధానాలు విన్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా యదను చేతితో కొట్టి ఇలా అన్నారు, సకల స్తోత్రములు అన్నియు అల్లాహ్‌కే చెందును. అతడే అల్లాహ్ ప్రవక్త ప్రతినాయకుడికి అల్లాహ్ ప్రవక్త ప్రీతిని పొందు భాగ్యమును కల్పించాడు.

హజ్రత్ ముఆజ్ ఇలా ఉల్లేకించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను యమన్‌కు పంపుచున్నప్పుడు ఇలా అన్నారు: భోగభాగ్యమైన జీవితాన్ని జీవించుటకు ప్రయత్నించకుము. ఎందుకనగా దేవుని దాసులు భోగభాగ్యమైన జీవితాన్ని జీవించాలని కోరుకోరు. ఈ కథనం ద్వారా ఎంతో స్పష్టముగా బహిర్గతమైన విషయమేమనగా, బహుమానములు మరియు వ్యాపారముల ద్వారా వచ్చిన సంపదను తన అప్పులు తీర్చుకోవడం కోసం ఖర్చుచేయడమైనది. అంతేగాకా వారు పేదలకు, ఆపన్నహస్తులకు ఖర్చుచేయుదరనే విషయం కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియును. అయినా కూడ హుజూర్ (స) వారితో నేను నీకు భోగభాగ్యమైన జీవితం కొరకు అనుమతించడం లేదు, అట్టి జీవితం నుండి దూరముగా ఉండాలని, కేవలం నీ అవసరాలు తీర్చుకొనుటకు మాత్రమే అనుమతిని ఇస్తున్నాను అని హితోపదేశం చేశారు. హజ్రత్ ముఆజ్ మరల ఇలా తెల్పినారు: యమన్ బయలు దేరుటకు నేను నా ఒంటే కల్లంలో కాలు పెట్టగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి సారిగా ఈ విధముగా ఉపదేశించారు: ప్రజలతో ఉత్తమగుణగణాలతో వ్యవహరించుము, ప్రజలతో ఉత్తమ గుణగణాలతో వ్యవహరించుము.

నేటి కాలంలో ముసల్మానుల పరిస్థితులను చూసుకున్నచో పై విధముగానే నడుచుకుంటున్నారా?, సీరతున్నబీ, మిలాదున్నబీ అందుకు అనుగుణముగానే జరుపుకుంటున్నారా?, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శాలపై, వారి ఉపదేశాలపై అనుసరించడమే అసలైన మిలాదున్నబీ జరుపుకోవడం అనబడుతుంది. హజ్రత్ ముఆజ్‌ను యమన్‌కు అమీర్‌గా నియమిస్తూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పంపినప్పుడు, వారి స్థాయిని ఈ పదాలలో తెలియజేశారు. ఇన్ని బుఅసతు లకుం ఖైరున్ అహలి అనగా, నేను మా అనుచరులలో అందరికన్న ఉత్తమమైన వారిని మీ కొరకు పంపుచున్నాను.

ఇబ్నే అబూ నజీ ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్‌ను యమన్ కొరకు నాయకులుగా నియమించి పంపుచూ యమన్ ప్రజలకు ఈ విధముగా వ్రాసి పంపారు: నిశ్చయముగా నేను మాలో ఉత్తమమైన, విజ్ఞానవంతులైన, ధార్మిక అవగాహన గల వ్యక్తిని నాయకుడిగా నియమించాను. మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు: హజ్రత్ ముఆజ్ రజియల్లాహు తాలా అనుహు ఇలా ఉల్లేఖించారు: ఇది ముస్లిం మరియు అహ్మద్ బిన్ హంబల్‌కు చెందిన కథనము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు 10 విషయాలను హితోపదేశం చేస్తూ ఇలా అన్నారు: మొదటి విషయం: ఒకవేళ మీరు హత్యచేయబడినను లేదా కాల్చివేయబడినను అల్లాహ్‌కు మాత్రం మరొకరిని సాటిగా కల్పించకుము. రెండవది: ఇళ్ళు మరియు ఆస్తుల నుండి మిమ్ములను వెలివేసినను మీ తల్లి దండ్రుల పట్ల అవిధేయతను ప్రదర్శించకూడదు. ఏది ఏమైనప్పటికి తల్లిదండ్రులను ఏమి అనకూడదు, వారు ఆస్తులు ఇచ్చినను, ఇవ్వకున్నను. మూడవ విషయం: విధిగావించబడిన నమాజ్‌లను తెలిసి తెలిసి వదిలి వేయకుము. ఎందుకనగా తెలిసి తెలిసి విధిగావించబడిన నమాజ్‌లను వీడువారు అల్లాహ్ తాలా రక్షణ, బాధ్యతలనుండి వైదొలుగుతారు. నాలుగవ విషయం: మద్యం సేవించకూడదు, ఎందుకనగా అన్ని అశ్లీలతలకు మద్యమే కారణం. ఐదవ విషయం: పాపం, అవిధేయత నుండి దూరముగా ఉండుము. ఎందుకనగా పాపం వలన దేవుడు ఆక్రోశిస్తాడు. ఆరవ విషయం: శత్రువుతో తలపడుచున్నప్పుడు పారిపోకూడదు. ప్రజల ప్రాణాలు పోవుచున్న పరువాలేదు. ఏడవ విషయం: ప్రజలు ఏదేని అంటువ్యాధులకు గురైనచో, మీరు ఆ ప్రాంతంలో ఉన్నప్పుడు మీరు అక్కడే ఉండండి. అంటువ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో ఆయా ప్రాంతాలలో మీరు ఉన్నచో ఆ ప్రాంతాలను వీడి ఇతర ప్రాంతాలకు వెళ్ళకూడదు. ఏడవ విషయం: మీ శక్తి సామర్థ్యముల మేరకు మీ కుటుంబసభ్యులపై ఖర్చు చేయుము. వారి అవసరాలు తీరు వరకు ఖర్చు చేయుము. వారి సంరక్షణ, విద్యావంటివాటి కొరకు సరైన విధముగా ఖర్చు చేయుము. వారిని క్రమశిక్షణలో పెంచుము. కఠినముగా వ్యవహరించ వలసి వచ్చినప్పుడు కొద్ది మేరకు కఠినత్వంను ప్రదర్శించవలెను. వారికి సరైన శిక్షణ ఇప్పించాలి, వారిలో దైవభీతిని కల్పించాలి. ఈ 10 విషయాలను వారు (స)నేర్పించారు.

హజ్రత్ ఇబ్నే ఉమర్ ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్‌తో ఇలా అన్నారు: ఓ ముఆజ్! నేను నీ శ్రేయస్సు కోరు సోదరుడి వలే నీకు సలహాలు ఇచ్చెదను. దైవ భీతిని కల్గియుండుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు, దీనిని ఇబ్నే ఉమర్ ఉల్లేఖించారు. మీరు దైవభీతిని కల్గియుండాలని నేను హితోపదేశం చేస్తున్నాను. కేవలం దైవభీతిని కల్గియుండడమే గాకుండా అనారోగ్యులను పరామర్శించుము, నిరుపేదలు, వింతంతువులకు నిత్యవసర వస్తువులను అందించుము. ఆపన్నహస్తులు, అభాగ్యులతో కలిసి కూర్చుకోవడం, తమ వైపు నుండి ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయాన్ని కల్పించడం, సత్యాన్ని పలుకడం, దైవ కార్యక్రమాలలో ఇతరుల దూషణలకు భయపడకూడదనే విషయాన్ని బోధిస్తున్నాను.

హజ్రత్ ఉమర్ ఒకసారి తన మిత్రులతో మీకు ఏమైన కోరిక ఉన్నచో కోరుకోండి అని తెలుపగా, వారిలో ఒకరు నా ఇంటి నిండా బంగారం నిండియున్నచో నేను దైవ మార్గములో ఖర్చు చేసేవాడిని, ధాన ధర్మాలు చేసేవాడిని అని అనెను. మరొకరు నా ఇంటి నిండా కూడ వజ్రవైఢూర్యాలు ఉన్నచో నేను కూడ దైవ మార్గములో ఖర్చుచేసేవాడిని, దానధర్మాలు చేసేవాడిని అని అనెను. అందుకు హజ్రత్ ఇంకా ఏమైన కోరికలు ఉన్నచో కోరుకోండి అని తెలుపగా, అందుకు వారు ఓ అమీరుల్ మోమినీన్! ఏమి కోరుకోవాలో నాకు అర్థం కావడం లేదు అని వారు సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ ఉమర్ ఇలా అన్నారు. నా ఇంట్లో హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్, హజ్రత్ ముఆజ్ బిన్‌జబల్, సాలిం మౌలా, అబూహుజైఫా, హజ్రత్ ఉజైఫా బిన్ యమాన్, ఉజైఫా బిన్ యమాన్ వంటి గొప్పవారు నా ఇంట్లో జన్మించినచో ఎంత బాగుండునో అని తమ ఆకాంక్షను వెల్లడించారు. గత కొన్ని రోజుల క్రితం హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ ప్రస్తావనలో కూడ ఈ కథనమును ప్రస్తావించడం జరిగింది.

హజ్రత్ ముఆజ్ హిజ్రి 9వ సంవత్సరము నుండి 11 వ సంవత్సరము వరకు రెండు సంవత్సరాల వరకు యమన్‌లోనే ఉన్నారు. ఒకసారి హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ఒక సంచితో 400ల దీనార్‌లు నింపి ఆ సంచిని హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్‌కు ఇచ్చిరమ్మని తన సేవకుడిని ఆదేశించాడు. ఈ విషయము కూడ గత జుమా ప్రసంగంలో ప్రస్తావించడం జరిగింది. కాని ఈ కథనమునకు చెందిన కొంత వివరణ మిగిలి యుండెను. కావున ఇప్పుడు నేను ప్రస్తావించెదను. ఆ సంచిని హజ్రత్ అబూ ఉబైదహ్‌కు ఇచ్చి, ఆ ధనాన్ని ఏం చేస్తాడో చూసిరమ్ము అని ఆదేశించాడు. కావున ఆ సేవకుడు ఆ సంచిని తీసుకొని వారి వద్దకు వెళ్ళి దీనిని అమీరుల్ మోమినీన్ మీ ఖర్చుల కోసం మీకు పంపించారు అని తెలుపెను. అందుకు వారు అల్లాహ్ వారిని కనుకరించును గాకా! అని దీవించి, తమ సేవకురాలిని పిలిపించారు, ఆపై ఈ ఏడు దీనారుల్ ఫలాన వ్యక్తికి, ఈ ఐదు దీనారుల్ ఫలాన వ్యక్తికి ఇచ్చిరమ్ము అని తెలిపెను. అలా ఆ దీనారులన్ని అయిపోయాయి. సేవకురాలిని పిలిచి పేదవారి ఇళ్ళలోకి ఆ దీనారులను పంచిపెట్టారు. మరల ఆ సేవకుడు హజ్రత్ ఉమర్ వద్దకు చేరుకొని అక్కడ చూసిన వృత్తాంతాన్ని తెలిపాడు. అప్పటి వరకు హజ్రత్ ఉమర్ మరో నాలుగు వందల దీనారులను హజ్రత్ ముఆజ్ కొరకు పంపించారు. రెండవ సంచిలో నింపి పంపించారు. ఆపై ఆ సంచిని హజ్రత్ ముఆజ్‌కు ఇచ్చి రమ్మని ఆదేశించారు. అంతేగాకా వారు ఆ దీనారులను ఏమి చేస్తారో కొద్ది సేపు ఉండి చూడమని కూడ సూచించారు. కావున ఆ సేవకుడు ఆ సంచిని తీసుకొని హజ్రత్ ముఆజ్ వద్దకు వెళ్ళాడు. ఆపై అమీరుల్ మోమినీన్ ఈదీనారులను మీ అవసరాల కోసం వాడుకొమ్మని సూచించారు అని తెలియజేశారు. అందుకు హజ్రత్ ముఆజ్ కూడ అల్లాహ్ వారిని కరుణించుగాకా! అని దీవించారు. ఆపై తన సేవకురాలని పిలిచి, ఇన్ని దీనారులను ఫలాన ఇంట్లో, మరికొన్ని దీనారులు

ఫలాన ఇంట్లో ఇచ్చిరమ్మని ఆదేశించారు. ఇంతలోనే హజ్రత్ ముఆజ్ భార్య కూడ అక్కడి వచ్చింది. దేవుని ప్రమాణం! మనం కూడ నిరుపేదలమే కదా అని అన్నారు. అనగా వారి ఇంట్లో కూడ ఏమి లేకుండెను. కొన్ని దీనారులను మనం కోసం కూడ ఉండనివ్వుము అని విన్నవించుకున్నది. మొదట్లో వచ్చిన విషయాలు అనగా వ్యాపారంలో లాభం పొందడం, బహుమానములను తీసుకోవడం వంటివి కూడ ఈ కథనము ద్వారా పూర్తిగా తేటతెల్లమవు తుంది. ఇక్కడ వివరముగా తెలుపడం జరుగుతుంది. మన ఇంట్లో కూడ ఏమి లేవు కదా!, మనం కూడ పేదవారమే కదా! మన కోసం కూడ కొన్ని దీనార్లను ప్రక్కన పెట్టండి అని వేడుకున్నారు. అప్పటి వరకు ఆ సంచిలో కేవలం రెండు దీనార్లు మాత్రమే మిగిలి యున్నాయి. మిగిలినవన్ని వారు పంచిపెట్టారు. హజ్రత్ ముఆజ్ ఆ రెండు దీనార్లను ఆమే వైపు విసిరివేశారు. ఆ సేవకుడు తిరిగి హజ్రత్ ఉమర్ వద్దకు వచ్చాడు. వారికి జరిగిన విషయం మొత్తాన్ని వివరించాడు. వారి వ్యవహారాన్ని చూసి హజ్రత్ ఉమర్ చాలా ఆనందించారు. ఆపై ఇలా అన్నారు. నిశ్చయముగా వారు ఇరువురు ఖర్చు చేయు విధానంను చూసినచో అట్టి గుణం రీత్య పరస్పరం సోదరులు.

షరీహ్ బిన్ ఉబైద్ మరియు రాషిద్ బిన్ సఅద్ మొ॥ వారు ఈ విధముగా ఉల్లేఖించారు. తుబూక్ లోయలో ఒక ప్రాంతం పేరు సుర్గ్. హజ్రత్ ఉమర్ సుర్గ్ ప్రాంతానికి చేరుకున్నప్పుడు సిరియా దేశంలో చాలా విపరీతముగా అంటువ్యాధి వ్యాపిస్తున్నదనే విషయాన్ని హజ్రత్ ఉమర్‌కు తెలియజేశారు. అందుకు హజ్రత్ ఉమర్ కూడ సిరియాలో భయంకరమైన అంటువ్యాధులు ప్రభలుచున్న విషయం నాకు తెలిసింది. కావున ఒకవేళ ఈ సందర్భములో నేను మృతి చెందినచో, హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ ప్రాణాలతో ఉన్నచో వారిని నేను నా తదుపరి ఖలీఫాగా ప్రకటిస్తున్నాను అని తెలిపారు. ఒకవేళ ఈ విషయంలో అనగా అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్‌ను ఎందుకు ఖలీఫాగా ప్రకటించావు అని అల్లాహ్ తాలా నన్ను ప్రళయదినమున ప్రశ్నించినచో అందుకు సమాధానముగా, ప్రతి ప్రవక్తకు ఒక అనుకరుడు ఉంటాడు, నా అనుకరుడు అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ అని నీ ప్రవక్త ప్రకటించు చుండగా నేను విన్నాను అని తెలుపుదును. ఈ అభిప్రాయం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తపరుస్తూ, ఖురైష్‌లలోనే గొప్ప వంశస్తులైన బనూ ఫహర్ తెగవారి పరిస్థితి ఏమౌతుంది? అని ప్రశ్నించారు. మరల హజ్రత్ ఉమర్ ఈ విధముగా అన్నారు: ఒకవేళ నేను మృతి చెందునాటికి అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ కూడ మృతి చెందినచో మీరు ముఆజ్ బిన్‌జబల్‌ను మీ ఖలీఫాగా ఎన్నుకోగలరు. ఒకవేళ సకల లోకాల సంరక్షకుడైన నా అల్లాహ్ ఇలా ఎందుకు చేశావు అని నన్ను ప్రశ్నించినచో, ప్రళయ దినమున వారిని ధార్మిక పండితుల ముందు తీసుకరావడం జరుగుతుందని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. విజ్ఞాన పరంగా వీరికి చాలా గొప్ప స్థాయి గలదు అని సమాధానం ఇచ్చెదను. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ మరియు హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ ఇరువురు హిజ్రి 15వ సంవత్సరములో జరిగిన యర్మూక్ యుద్ధంలో సైనిక పటాలము క్రమవరుసలకు కమాండర్‌గా వ్యవహరిస్తూ సైన్యానికి కుడివైపు ఉండు భాగానికి నాయకులుగా వ్యవహరించారు. క్రైస్తవులు ఎంత బలంగా దాడి చేశారనగా, ముస్లిం సైన్య పటాలపు క్రమ వరుస అదుపు తప్పి సైన్యం నుండే వేరైపోయినది. సైనికులు చెల్లాచెదురు కాగా, ఆ దృశ్యాన్ని చూసి హజ్రత్ ముఆజ్ ఎంతో ధైర్యాన్ని, నిలకడను ప్రదర్శించారు. అంతేగాకా తమ గుర్రముపై నుండి క్రిందికి దిగి, ఇక నేను నేలపై నిలబడి యుద్ధం చేస్తాను. మీలో ఎవరైన వీరుడు ఉన్నచో ఈ గుర్రపు హక్కును నెరవేర్చుటకు సిద్ధముగా ఉన్నచో వారికి ఈ గుర్రమును అప్పగించబడును అని ప్రకటన చేశారు. ఆ సమయంలో వారి కుమారుడు కూడ యుద్ధ మైదానంలో ఉన్నారు. వారు ఇలా అన్నారు: నేను ఆ హక్కును నెరవేర్చగలను. ఎందుకనగా ఆ గుర్రము ద్వారా నేను ఇతరుల కంటే మంచిగా యుద్ధం చేయగలను. మొత్తానికి తండ్రి కుమారులు ఇద్దరు రోమన్ సైనికుల వరసలను చీల్చుకుంటూ ముందుకు వెళ్ళారు. వారి వీరోచితమైన పోరాటాన్ని చూసి తడబడుచున్న ముసల్మానుల అడుగులు మరల స్థిరత్వమును ఏర్పర్చుకున్నాయి. వారి భయాందోళనకర స్థితి దూరమైనది, ఫలితముగా శత్రువులు ఓడిపోయారు, ముసల్మానులకు విజయం లభించింది. అబూ ఇద్రీస్ ఖూలాని ఇలా తెల్పినారు: నేను సిరియాలోని దమిష్కస్ నగరపు మస్జిద్‌లోకి ప్రవేశించాను. అక్కడ తళతళాడే దంతాలు గల ఒక నవయువకుడు కనిపించాడు. ఆ యువకుని చుట్టు ప్రజలు ప్రోగైనారు. ప్రజలు ఏదైన సమస్యలలో చిక్కుకున్నచో వాటి పరిష్కారానికి వారి వద్దకు వెళ్ళేవారు. వారి అభిప్రాయానికి విలువ ఇచ్చేవారు. వారిని గూర్చి నేను అడిగి తెలుసుకోగా, వారు హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ అని తెలుపడం జరిగింది. మరుసటి రోజు నేను మధ్యాహ్నం మరల మస్జిద్‌కు వెళ్ళగా వారు నా కన్న ముందే అక్కడ కనిపించారు. ఆ సమయంలో వారు నమాజ్ సల్పుచున్నారు. నేను వారిని గూర్చి ఎదురు చూస్తూ ఉండిపోయాను. వారు నమాజ్ ముగించుకున్న తరువాత నేను వారి ముందుకు వెళ్ళి నిలబడ్డాను. ఆపై వారికి సలాంలు తెలిపాను. వారితో అల్లాహ్ ప్రమాణం! నాకు అల్లాహ్ ప్రీతి వలన నాకు మీ పట్ల ప్రేమాభిమానాలు గలవు అని తెలిపాను. అందుకు హజ్రత్ ముఆజ్ దేవుని ప్రమాణమా! అని అడిగారు, అందుకు నేను దేవుని ప్రమాణమే అని అన్నాను. అందుకు మరల వారు దేవుని ప్రమాణమా! అని మరల అడిగారు అందుకు నేను దేవుని ప్రమాణమే అని సమాధానం ఇచ్చాను. అప్పుడు వారు నా దుప్పటి అంచును పట్టుకొని నన్ను తన వైపు లాగుకున్నారు. ఆపై ఇలా అన్నారు. సంతోషించుము! ఎందుకనగా, నా కోసం ఒకరు మరొకరిని అభిమానించుకునేవారు, నా కోసం ఒకరు మరొకరి వెంట కూర్చునేవారు, నా కోసం ఒకరు మరొకరిని కలుసుకునేవారు, నా కోసం ఒకరు మరోకరిపై ఖర్చు చేసుకునేవారి కొరకు నా అభిమానం కూడ తప్పకుండా కల్గును అని వైభవోపేతుడైన అల్లాహ్ తెల్పినాడని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. అనగా అల్లాహ్ తాలా కూడ అలాంటి వారిని అభిమానిస్తాడు.

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ముఆజ్ బిన్ జబల్‌కు ఇద్దరు భార్యలు గలరు, వంతుల వారిగా వారు ఒక భార్య వద్ద ఉన్నచో రెండవ భార్య వద్ద మంచినీళ్ళు కూడ త్రాగేవారు కాదు. ఇంతగా న్యాయాన్ని పాటించేవారు. మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ముఆజ్ బిన్ జబల్‌కు ఇద్దరు భార్యలు. వంతుల వారిగా వారు ఒక భార్య వద్ద ఉన్నచో రెండవ భార్య ఇంట్లో వజూ కూడ చేసుకునేవారు కాదు. ఆ ఇద్దరు భార్యలు సిరియాలో అంటువ్యాధులు ప్రభలినప్పుడు మృతి చెందారు. కావున వారి ఇరువురిని ఒకే సమాధిలో ఖననం చేయడం జరిగింది. సమాధి చేయునప్పుడు ముందుగా ఎవరిని సమాధిలోకి దించాలి అనే విషయంలో కూడ వారు చిట్టీలు వేసారు. ఇది వారి న్యాయబద్ధత.

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

సీరతుస్సహాబలోని ఒక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ముఆజ్‌కు ఇద్దరు భార్యలు గలరు, వారు ఇరువురు అంటువ్యాధుల వలన మృతి చెందారు. అనగా వారి కాలంలో ప్రభలిన కలర వలన వారు మృతి చెందారు. వారికి అబ్దుర్రహ్మాన్ అనే ఒక కుమారుడు ఉన్నట్లు కూడ మనకు కొన్ని కథనాల ద్వారా తెలుస్తుంది. వారు యర్మూక్ యుద్ధంలో హజ్రత్ ముఆజ్‌తో పాటు పాల్గొన్నారు. కాని వారు కూడ చివరికి కలర వ్యాధితోనే మృతి చెందారని తెలుస్తుంది. హజ్రత్ అబూ ఉబైదహ్ కలర వలన మృతి చెందినప్పుడు హజ్రత్ ఉమర్ హజ్రత్ ముఆజ్‌ను సిరియాకు అమీర్‌గా నియమించారు. అమ్వాస్ ఒక నగరం పేరు. దీనిని గూర్చి ఇంతకు ముందు కూడ వివరంగా ప్రస్తావించడం జరిగింది. ఈ నగరం యర్మిలా నుండి ఏడు మైళ్ళ దూరంలో గలదు. పైగా ఇది బైతుల్ ముఖద్దస్ మార్గంలో గలదు. హజ్రత్ ముఆజ్‌కు ఆ సంవత్సరమే అదే కలర వ్యాధితో మృతి చెందారు. కసీర్ ఇబ్నే మర్రత్‌లో ఈ విధముగా ఒక కథనము గలదు. హజ్రత్ ముఆజ్ తన అనారోగ్య స్థితిలో మాతో ఇలా అన్నారు: నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒక కథనము విన్నాను. కాని నేను దానిని దాచి పెట్టాను. ఎవరి చివరి పదాలు లా ఇలాహా ఇల్లల్లాహ్ అగునో వారికి స్వర్గం ప్రాప్తిస్తుంది అని తెల్పుచుండగా నేను విన్నాను. మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ముఆజ్ ఇలా అన్నారు. మీరు కేవలం ఈ ఒక్క కథనమునే అనుసరిస్తూ ఇతర సత్కార్యములను వదలివేస్తారనే భయంతో నేను ఈ కథనాన్ని దాచి పెట్టవలసి వచ్చింది. సిరియాలో కలర వ్యాపించినప్పుడు, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ కూడ కలరకు గురైనారు. ఫలితముగా వారు సృహా కోల్పేయేవారు. మరల వారికి సృహా రాగానే ఇలా అనేవారు. ఓ అల్లాహ్! నీవు నీ బాధను నాపై పడవేయుము. నీ గౌరవ ప్రతిష్ఠల ప్రమాణం!, నేను నిన్ను అభిమానిస్తున్నాను. అంతలోనే వారు మరల సృహా కోల్పేయేవారు, మరల వారికి సృహా రాగానే పై విధముగానే పలికేవారు.

హజ్రత్ మఆజ్ బిన్ జబల్ మృతి చెందే సమయము వచ్చినప్పుడు ఉదయం అయినదా? అని అడిగిరి. ఇంకా సూర్యోదయం కాలేదని చెప్పబడెను. కావున ఉదయం అయిన తర్వాత సూర్యోదయం అయినదని వారికి చెప్పబడెను. ఏ రాత్రి తర్వాత వచ్చే ఉదయం నరకము వైపు తీసుకెళునో ఆ రాత్రితో నేను అల్లాహ్ శరణము కోరుతున్నాను. నేను మరణమునకు స్వాగతం పలుకుతున్నాను. నేను నా ప్రియునితో భేటి అగుటను స్వాగతిస్తున్నాను. ఇది చాలా కాలము తర్వాత వస్తుంది. ఓ అల్లాహ్! నేను నీతో భయపడుతానని నీకు తెలుసు. కాని నేడు నేను ఆశతో వున్నాను. ప్రపంచము, సుదీర్ఘ జీవితములో నదులు త్రవ్వుటకు లేదా అందులో వృక్షములు నాటుటకు నేను దానిని ప్రేమించను. కాని దానిలో మధ్యాహ్న దాహము, పరిస్థితుల ఇబ్బందులను భరించుటకు, నీ స్మరణ చేయబడే విద్యావంతులతో కూర్చొనుటకు. మరో కథనములో ఇట్లు గలదు. హజ్రత్ మఆజ్ మృత్యువు సమీపించినప్పుడు వారు ఏడ్వడం మొదలు పెట్టిరి. మీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులైనను మీరెందుకు ఏడుస్తున్నారు అని వారిని అడగబడెను. వారిట్లనిరి. మరణిస్తున్నాననే బాధ వలన లేదా ప్రపంచమును వెనుక వీడి పోతున్నానని నేను ఏడ్వడం లేదు. రెండు పక్షములు ఏర్పడును. ఏ పక్షములో నేను వేయబడుదునో తెలియక ఏడుస్తున్నాను. ఒకటి స్వర్గీయుల పక్షము కాగా మరొకటి నరకవాసుల పక్షము. అల్లాహ్ భయము మాత్రమే వున్నది. అందుకే ఏడుస్తున్నాను. ముస్నద్ అహ్మద్ హంబల్‌లో ఒక కథనమిట్లు గలదు. పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వపల్లం ఇట్లు ఉపదేశించినట్లు నేను విన్నానని హజ్రత్ మఆజ్ ఉల్లేఖించారు. త్వరలోనే మీరు సిరియాకు వలస పోవుదురు. దానిని మీరు జయింతురు. కాని అక్కడ పుండ్లు, కురుపుల ఒక వ్యాధి మీకు అంటుకొనును. అది మనిషిని నిచ్చెనలోని ఒక మెట్టుతో పట్టుకొనును. అల్లాహ్ వారికి దాని ద్వారా అమరులగు సత్కారము ప్రసాదించును, వారి కర్మలను పవిత్రీకరించును. ఓ అల్లాహ్! ఈ హదీసును మఆజ్ బిన్ జబల్ పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వపల్లంతో విన్న విషయము నీకు తెలుసు. కావున అతనికి, అతని కుటుంబ సభ్యులకు ఇందులోని అధిక భాగము ప్రసాదించు. అనగా వారు తెలుపుతున్నారు. కావున వారందరు ఈ మహమ్మారికి గురైరి. వారిలోని ఒక్కరు కూడ బ్రతక లేదు. హజ్రత్ మఆజ్ చూపుడు వ్రేలుకు మహమ్మారి వ్యాధి వలన ఒక కురుపు అయ్యెను. దీనికి బదులు నాకు ఎర్రటి ఒంటెలు లభించుట కూడ నాకు ఇష్టము లేదు. నాకు ఇందులోనే సంతోషము గలదు. తిబ్రి చరిత్ర పుస్తకములో ఇట్లు గలదు. వారి అరచేతిలో ఒక పుండు అయినది. వారు తమ అరచేతిని చూస్తు దాని వెనుకను ముద్దాడుతు ఇట్లనే వారు. నీ బదులు ప్రపంచములోని ఏదేని లభించుట నాకు ఇష్టము లేదు. హజ్రత్ మఆజ్ బిన్ జబల్ హిజ్రి 18వ సంll లో మృతి చెందారు. వారి వయసు గురించి విభిన్న కథనములు గలవు. వాటి ప్రకారము 33,34 లేదా 38 సంll ల వయసు తెలుపబడెను. హదీసులలో హజ్రత్ మఆజ్ ప్రస్తావించిన హదీసుల సంఖ్య 157 కు చేరినది. వీటిలోని రెండు హదీసులు బుఖారి, ముస్లిం అనగా రెండింటిలో ఒకే విధంగా ప్రస్తావించబడినవి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు అబ్దుల్లాహ్ బిన్ అమర్. హజ్రత్ అబ్దుల్లాహ్ అన్సార్ తెగ ఖజ్రజ్‌లోని బనూ సల్మా శాఖకు చెందినవారు. వారి తండ్రి పేరు అమర్ బిన్ హరామ్ కాగా వారి తల్లి పేరు రబాబ్ బిన్తె ఖైస్. పవిత్ర ప్రవక్త వలస పోకముందు సుమారు 40 సంవత్సరముల క్రితం జన్మించారు. అనగా వలస సందర్భమున వారి వయసు 40 సంll లు వుండెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఒక ప్రఖ్యాత అనుచరులైన హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ తండ్రి. హజ్రత్ అమర్ బిన్ జమూహ్‌కు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ బావ మరిది అవుతారు. బైఅతె అఖ్బా సానియాలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ పాల్గొన్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన 12 నఖీబ్లు (పర్యవేక్షకుల)లో ఒకరు. వీరు బదర్ యుద్ధములో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధములో మృతి చెందారు. కొందరి దృష్టిలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఉహద్ యుద్ధములో ముస్లిముల తరపున అమరులైన ప్రథమ వ్యక్తి. వారు విశ్వాసము ప్రకటించిన సంఘటన ఇట్లు గలదు. హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ ఇట్లు ప్రస్తావించారు. హజ్ చివరి మూడు రోజులు అనగా 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు అయిన తష్రీఖ్ రోజులలోని మధ్య రోజు అఖ్బాలో మేము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అగుతామని వాగ్దానము చేసి వుంటిమి. అఖ్బా మక్కా మరియు మినాకు మధ్యలో వున్నది. ఇంతకు ముందు కూడ ప్రస్తావించాను. మేము హజ్ పూర్తి చేసుకున్నాము. మేము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో వాగ్దానము చేసిన రాత్రి వచ్చినది. అప్పుడు మాతో పాటు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ కూడ వుండిరి. వారు మా నాయకులలోని ఒక నాయకులు. మాలోని మంచి వ్యక్తులలో ఒకరు. మేము వారిని మాతో పాటు తీసుకెళ్ళాము. కాని అన్యారాధులతో మేము మా విషయమును రహస్యముగా వుంచాము. మేము వారితో ఇట్లంటిమి. ఓ అబూ జాబిర్ మీరు మా నాయకులలో ఒకరు, మా మంచి వ్యక్తులలో ఒకరు. వారి ఉ

**ఇమామ్ వాఖ్యములు**

"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు"

(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

ర్ఫ్ అబూ జాబిర్ అయినందున వారిని అబూ జాబిర్ అని కూడ పిలిచేవారు. కనుక మేము వారితో ఇట్లంటిమి. ఓ అబూ జాబిర్ మీరు మా నాయకులలో ఒకరు, మా మంచి వ్యక్తులలో ఒకరు. మీరు నరకపు ఇంధనముగా మారుట మాకిష్టము లేదు. మేము వారికి ఇస్లాం వైపు ఆహ్వానము అందించితిమి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో అక్బా ప్రాంతములో భేటి అయ్యే విషయమును వారికి తెలిపితిమి. కావున వారు ఇస్లాం స్వీకరించి, బైఅతె అఖ్బాలో పాల్గొని నఖీబ్ (పర్యవేక్షకులు)గా నియమితులైరి. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇట్లు ఉల్లేఖించారు. నేను, నా తండ్రి, నా ఇద్దరు మామయ్యలు అఖ్బాలో పాల్గొన్న వారిలో వున్నాము. ఒక కథకుని నామము ఇబ్నె అయీన. ఇబ్నె అయీనా ఇట్లు ఉల్లేఖించారు. వారిలో ఒకరు బరా బిన్ మారూర్ కూడ వుండిరి. అఖ్బా సానియా గురించి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లోని వివరములను ఇంతకు ముందు కూడ నేను ఒకరిద్దరు అనుచరుల ప్రస్తావనలో భాగంగా ప్రస్తావించాను. ఇక్కడ కూడ కొంత భాగమును ప్రస్తావించెదను. బైఅతె అఖ్బా సానియా గురించి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ గురించి గల కొంత భాగమును ప్రస్తావించెదను.

నబ్వీ 13వ సంవత్సరములోని జిల్ హజ్జహ్ నెలలో హజ్ సందర్భమున ఔస్, ఖజ్రజ్ తెగల వందలాది మంది హజ్‌లో పాల్గొన్నారు. వీరిలోని 70 మంది ఇస్లాంలో ప్రవేశించిన లేదా ముస్లిములగుటకు సిద్ధముగా వుండిరి. వీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అగుటకు వచ్చి యుండిరి.

ఈ సందర్భమున ఒక బృందము విడిగా భేటి కావలసిన అవసరముండెను. అందుకే హజ్ ప్రార్థనలు ముగించుకున్న తర్వాత జిల్ హజ్జహ్ నెలలోని మధ్య తేదీని నిర్ణయించుకొనిరి. ప్రశాంతంగా, శ్రద్ధతో విడిగా సంభాషించుకోవలెనని ఆ రోజు రాత్రి 12 గంllలకు వీరందరు గత సంవత్సరం కలిసిన లోయలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటీ కావాలని నిర్ణయించుకున్నారు. అందరు కలిసి రాకూడదని, ఒక్కొక్కరు లేదా ఇద్దరిద్దరు నిర్ణీత సమయమున అనుకున్న లోయకు చేరుకోవాలని, నిద్రిస్తున్న వ్యక్తిని నిద్ర లేపకూడదని, హాజరు లేని వ్యక్తి కొరకు ఎదురు చూడొద్దని వారు అన్సార్‌కు సూచనలిచ్చిరి. కనుక నిర్ణీత తేదీ వచ్చినప్పుడు రాత్రి మొదటు భాగము గడిచి పోయిన తర్వాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా ఇంటి నుండి బయలు దేరిరి. దారిలో తమ చిన్నాన అబ్బాస్‌ను తమ వెంట తీసుకొనిరి. వారప్పటికి అన్యారాధకులుగానే వుండిరి. కాని వారిని ప్రేమించేవారు. హాషిమ్ వంశములో నాయకులుగా వుండిరి. అనంతరం వారిద్దరు కలిసి ఆ లోయకు చేరుకున్నారు. ఇంకా చాలా సమయము గడవక ముందే అన్సార్ కూడ ఒక్కొక్కరు, ఇద్దరిద్దరు అక్కడికి చేరుకున్నారు. ఔస్, ఖజ్రజ్ తెగలకు చెందిన 70 వ్యక్తులు ఇందులో పాల్గొనిరి. మొట్ట మొదట అబ్బాస్ సంభాషణ మొదలు పెట్టి, ఇట్లనిరి. ఓ ఖజ్రజ్ తెగ ప్రజలారా! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ వంశములో గౌరవనీయులు, ప్రియులు, ఆ వంశము నేటి వరకు వారికి అండగా నిలిచినది. ప్రతి ప్రమాద ఘడియలో వారి రక్షణకు నిలబడినది. కాని ఇప్పుడు తమ దేశమును విడిచి మీ వద్దకు పోవాలని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించుకున్నారు. కావున వారిని మీ వద్దకు తీసుకెళ్ళాలని మీరు ఆశిస్తున్నచో అన్ని విధాలా మీరు వారికి రక్షణ కల్పించవలయును. ప్రతి శత్రువును ఎదుర్కోవలెను. ఇందుకు మీరు సిద్ధముగా వున్నచో మంచిది లేనిచో ఇప్పుడు స్పష్టముగా చెప్పండి. ఎందుకనగా స్పష్టమైన మాట మంచిగా వుండును. అన్సార్ తెగలోని పెద్ద మనిషి ఒక పలుకుబడిన నాయకులైన సజ్జనులు బారా బిన్ మారూర్ ఇట్లనిరి. అబ్బాస్! మేము నీ మాట విన్నాము. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా తమ నోట ఏమైనా మాట్లాడాలని, మాపై మోపబడుతున్న బాధ్యత గురించి చెప్పాలని మేము కోరుకుంటున్నాము. ఇందుకు స్పందిస్తు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదట పవిత్ర ఖుర్ఆన్‌లోని కొన్ని సూక్తులను పఠించి, అనంతరం ఒక సంక్షిప్త ఉపన్యాసము చేసిరి. ఇందులో ఇస్లాం బోధను తెలిపి, అల్లాహ్ హక్కులు, ప్రజల హక్కులను వివరించిరి. తర్వాత ఇట్లనిరి. మీరు మీ బంధు, మిత్రులను రక్షించుకున్నట్లే అవసరమొచ్చినప్పుడు నాతో వ్యవహరించగలరని మాత్రమే నేను కోరుతున్నాను. వారు ప్రసంగము ముగించుకున్న తర్వాత బరా బిన్ మారూర్ అరబ్ దేశ ఆచార మేరకు వారి సల్లల్లాహు అలైహి వసల్లం హస్తమును పట్టుకొని తమ చేతిలో పెట్టుకొని ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్త! మిమ్ములను సత్యము, నిజముతో పంపిన అల్లాహ్ ప్రమాణముగా! మేము మా ప్రాణముల వలె మీకు రక్షణ కల్పిస్తాము. వారిలోని మరొక వ్యక్తి ఇట్లడిగెను. సరే మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము. కాని మీకు విజయము లభించినప్పుడు మీరు మమ్ములను వీడి పోతారా! అని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశ్నించెను. దీనికి స్పందిస్తు వారు సల్లల్లాహు అలైహి వసల్లం చిరు నవ్వు నవ్వి ఇట్లనిరి. మీ రక్తము నా రక్తము. మీ మిత్రులు నా మిత్రులు. మీ శత్రువులు నా శత్రువులగుదురు. అప్పుడు అబ్బాస్ బిన్ ఉబాదహ్ తన సహచరులను చూస్తు ఇట్లనిరి. ఈ వాగ్దానము, ప్రతిజ్ఞకు అర్థము ఏమిటో మీకు తెలుసా! దీని అర్థమేమనగా ఇప్పుడు ప్రతి నల్ల జాతీయుడు లేదా తెల్ల జాతీయుడు అనే భేదము లేకుండా ప్రపంచములోని ప్రతి ఒక్కరిని ఎదురించుటకు సిద్ధముగా వుండవలెను, ప్రతి త్యాగమునకు సన్నద్ధం కావలెను. అవును. మాకు ఈ విషయము తెలుసని ప్రజలు సమాధానమిచ్చిరి. ఓ దైవ ప్రవక్త! దీనికి ఫలితముగా మాకేమి లభించును? అని వారడిగిరి. మీకు అల్లాహ్ స్వర్గము లభించును. అది అతని వరములలో అన్నిటికంటే గొప్ప వరమని వారు బదులిచ్చిరి. అందరు ముక్తకంఠంగా అటులైనచో మాకీ వ్యాపారము అంగీకారమే, ఓ దైవ ప్రవక్త మీ హస్తము ముందుకు పెట్టండి అని అనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ హస్తమును ముందుకు పెట్టిరి. ఈ 70 మంది త్యాగమూర్తులు రక్షణాత్మక ఒప్పందముతో వారి హస్తముపై విక్రయించబడిరి. ఈ బైఅత్ పేరు బైఅతె అఖ్బా అంటారు. బైఅత్ అయిన తర్వాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మూసా తమ జాతిలో నుండి 12 మందిని పర్యవేక్షకులుగా ఎన్నుకొనిరి. వారు మూసా తరపున వారి జాతిలో పర్యవేక్షకులు, రక్షకులుగా వుండిరి. కావున నేను సైతం మీలో నుండి 12 మందిని పర్యవేక్షకులుగా నియమించదలచితిని. వారు మీకు పర్యవేక్షకులు, రక్షకులుగా వుందురు. వారు నా కొరకు ఈసా అనుచరుల వలె వ్యవహరింతురు. వారు నా కొరకు తమ జాతీయుల పట్ల బాధ్యులుగా పని చేయుదురు. కనుక మీరు సముచితమైన వ్యక్తుల పేర్లను ప్రతిపాదించి నాకు సూచించండి. ఇలా 12 మంది ప్రతిపాదించబడిరి. వారిని వారు సల్లం అంగీకరించిరి. వారిని ఒక్కొక్క తెగకు పర్యవేక్షకులుగా నియమించి, వారి బాధ్యతలను వారికి తెలిపిరి. కొన్ని తెగలకు ఇద్దరిద్దరు పర్యవేక్షకులను కూడ నియమించిరి. సారాంశమేమనగా పన్నెండు మంది పర్యవేక్షకులలో అబ్దుల్లాహ్ బిన్ అమర్ పేరు కూడ వుండెను. వారిని కూడ వారు పర్యవేక్షకులుగా నియమించిరి.

ఒక కథనములో ఇట్లు గలదు. ఉహద్ యుద్ధము సందర్భమున దాంబికుల నాయకుడైన అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ మోసమునకు పాల్పడగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ వారికి హితోపదేశము చేసెను. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇట్లు ఉల్లేఖించారు. నా తండ్రి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ మరియు నా మామయ్య ఉహద్ యుద్ధములో అమరులైనారు. మరో కథనములో ఇట్లు గలదు. నా అత్తమ్మ అనగా హజ్రత్ అమర్ బిన్ జమూహ్ భార్య వారిద్దరిని ఒంటెపై పెట్టుకొని వారిని

మదీనా తీసుకొస్తుండెను. అమరులైన తమ వారిని యుద్ధ మైదానములోనే సమాధి చేయండని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరపున ఒక వ్యక్తి ప్రకటించెను. కావున వారిద్దరిని యుద్ధ మైదానమునకు తీసుకెళ్ళి అక్కడే సమాధి చేయబడెను.

ఒక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇట్లు ఉల్లేఖించారు. ఉహద్ యుద్ధము సందర్భమున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారనే వార్త మదీనాలో వ్యాపించినది. ఈ వార్త విని మదీనాలో రోదనలు మిన్నంటినవి. అప్పుడు అన్సార్‌లోని ఒక మహిళ కూడ మదీనా నుండి బయలు దేరెను. దార్లో ఆమె తన తండ్రి, కుమారుడు, భర్త, సోదరుల పార్థివ దేహాలను చూసెను. కథకుడు ఇట్లనెను. మొదట ఆమె ఎవరి పార్థివ దేహమును చూసినదో తెలియదు. ఆమె వారిలోని ఒకరి ముందుకు వచ్చినప్పుడు ఇతడెవరు? అని ఆమె ప్రశ్నించేది. ప్రజలు నీ తండ్రి, నీ సోదరుడు, నీ భర్త, నీ కుమారుడు అని సమాధానిమిచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా వున్నారని ఆమె అడిగేది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ ముందట వున్నారని ప్రజలు సమాధానమిచ్చిరి. తుదకు ఆమె వారి వద్దకు చేరుకున్నది. వారి వస్త్రములను పట్టుకొని ఇట్లు వేడుకొనెను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! నా తల్లి దండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! మీరు క్షేమంగా వున్నచో నేను ఎవరి మరణమును లెక్క చేయను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె ఖిలాఫత్ కంటే ముందు రెండు మూడు సంవత్సరముల క్రితం జల్సా సాలానాలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర, యుద్ధముల అంశముపై ఉపన్యాసము చేసేవారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ గురించి వారక్కడ ప్రసంగించిన విషయమును నేనిక్కడ చదివి వినిపిస్తాను. వారిట్లు ప్రసంగించిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ సోదరి హజ్రత్ అమర్ బిన్ జమూహ్ భార్య తమ సోదరుని వలె దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చాలా ప్రేమించేది. భర్త ఈ యుద్ధములో అమరుడయ్యెను. సోదరుడు ఈ యుద్ధములో అమరుడయ్యెను. ఈ యుద్ధములో కుమారుడు అమరుడయ్యెను. కాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమము ఈ దుఃఖములన్నిటిని జయించెను. హజ్రత్ ఆయిషా సిద్దీఖ ఇట్లు తెలిపిరి. పరిస్థితులను తెలుసుకొనుటకు నేను రణరంగము వైపు వెళుంటిని. మార్గమధ్యలో హింద్ నామము గల అమర్ బిన్ జమూహ్ భార్య ఒంటె ముకుతాడు పట్టుకొని మదీనాకు వస్తుండగా నేను చూచితిని. రణరంగ పరిస్థితి ఎట్లున్నదని నేను ఆమెను అడిగితిని. అల్‌హందులిల్లాహ్ అంతా క్షేమంగా వున్నది. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమంగా వున్నారని ఆమె సమాధానమిచ్చెను. ఇంతలోనే ఒంటెపై ఏమో పెట్టి వున్నట్లు నేను చూచితిని. ఈ ఒంటెపై ఏమి పెట్టి వున్నదని నేను ప్రశ్నించితిని. ఆమె ఇట్లనెను. నా భర్త అమర్ బిన్ జమూహ్ పార్థివ దేహము, నా సోదరుడు అబ్దుల్లాహ్ బిన్ అమర్ పార్థివ దేహము, నా కుమారుడు ఖల్లాద్ శవము. ఆమె చెప్పి మదీనాకు వెళ్ళ సాగెను. కాని ఒంటె కూర్చొనెను. ఎంత ప్రయత్నించినా అది లేవలేదు. తుదకు అది లేవగా మదీనా వైపు వెళ్ళుటకు నిరాకరించెను. అప్పుడు ఆమె అనగా ఆ స్త్రీ ఒంటె ముకుతాడు ఉహద్ మైదానము వైపు త్రిప్పెను. అప్పుడది ఆనందముతో నడవడం మొదలు పెట్టెను. ఇటు ఈ మహిళ అభిమాన, ప్రేమానురాగాల కథ ఇలా కొనసాగుతుండగా అటు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో ఇట్లనుచుండిరి. వెళ్ళి అమర్ బిన్ జమూహ్, అబ్దుల్లాహ్ బిన్ అమర్ శవములను వెతకండి. వారిద్దరిని కలిపి సమాధి చేయబడును. ఎందుకనగా వారిద్దరు ఇహలోకములో కూడ పరస్పరం చాలా ఆప్యాయతతో వుండేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు వారిద్దరి చింతన చాలా వుండేది. మరొక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఉహద్ యుద్ధము కొరకు బయలు దేరుటకు సంకల్పించినప్పుడు తమ కుమారున్ని హజ్రత్ జాబిర్‌ను పిలిచి ఇట్లనిరి. ఓ నా కుమారుడా! మొట్టమొదట అమరులయ్యే వారిలో నేను వుండునట్లు నేను భావిస్తున్నాను. నాకు ప్రియాతి ప్రియమైన వారిలో నేను నా వెనుక దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికి తర్వాత నిన్ను తప్ప మరెవరిని వీడడం లేదు. నాపై కొంత రుణమున్నది. నువ్వు దానిని నా తరవున చెల్లించుము. నీ సోదరీమణులతో మంచిగా వ్యవహరించవలెనని నేను నీకు గట్టిగా ఆదేశిస్తున్నాను. హజ్రత్ జాబిర్ ఇట్లనిరి. మరుసటి రోజు ఉదయం నా తండ్రి అందరికంటే ముందు అమరులైరి. శత్రువులు వారి ముక్కు, చెవులు కోసివేసిరి. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధములో అమరులైన వారిని సమాధి చేయుటకు వచ్చినప్పుడు ఇట్లనిరి. వీరికి అయిన గాయాలతోటే వీరికి శవ వస్త్రములు కప్పండి. ఎందుకనగా వీరిపై నేను సాక్ష్యముగా వున్నాను. అల్లాహ్ మార్గములో గాయాల పాలైన ముస్లిం ప్రళయ దినమున వచ్చినప్పుడు అతని రక్తము ప్రవహిస్తుండును. దాని రంగు సాఫ్రాన్ వలె వుండును. దాని సువాసన కస్తూరి మాదిరిగా వుండును. అనగా వీరు దైవ ప్రసన్నులు. వీరు అల్లాహ్ తఆలా సమక్షమునకు హాజరగుదురు. వీరికి స్నానము చేయించవలసిన లేదా ప్రత్యేకంగా శవ వస్త్రములు తొడిగించవలసిన అవసరం లేదు. వీరిపై వున్న వస్త్రములే వీరి శవ వస్త్రములు. హజ్రత్ జాబిర్ ఇట్లనిరి. నా తండ్రికి ఒక చద్దరు కప్పబడెను. పవిత్ర ఖుర్ఆన్ ఎవరికి ఎక్కువ తెలుసునని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగేవారు. వారికి ఎవరిని చూపింబడెనో అతనిని సమాధిలో అతని సహచరుల కంటే ముందు దించండని వారనేవారు. అనగా పవిత్ర ఖుర్ఆన్ ఎక్కువ తెలిసిన వ్యక్తులను వారు మొదట సమాధి చేయించేవారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఉహద్ రోజు అందరికంటే ముందు అమరులైనారని ప్రజలు చెప్పుకునేవారు. అందరికంటే ముందు అమరులైన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్‌ను సుఫ్యాన్ బిన్ అబ్దె షంస్ హతమార్చినట్లు కూడ ప్రజలు మాట్లాడుకునేవారు. ఓటమి ఎదురు కాక ముందే వారి అంత్యక్రియ ప్రార్థన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివించిరి. రెండవ సారి దాడి జరగకముందే వారు వారి జనాజ నమాజ్ చదివించిరి. అప్పుడు వారిట్లనిరి. అబ్దుల్లాహ్ బిన్ అమర్‌ను అమర్ బిన్ జమూహ్‌ను ఒకే సమాధిలో సమాధి చేయండి. ఎందుకనగా వారిద్దరి మధ్య ఎంతో ఆప్యాయత, ప్రేమానురాగాలు వుండెను. ఇంకా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రపంచములో పరస్పరం ఆప్యాయతలు, మర్యాదలు కలిగి వున్న వారిని ఒకే సమాధిలో సమాధి చేయండి. ఇంకా వారిట్లు తెలిపిరి. అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఎర్రటి రంగు కలిగి వుండగా, వారి తల ముందు భాగాన వెంట్రుకలు లేకుండెను. ఎక్కువ పొడుగైన వ్యక్తి కాదు. కాని హజ్రత్ అమర్ బిన్ జమూహ్ పొడుగైన మనిషి. అందుకే ఇద్దరిని గుర్తు పట్టి, వారిద్దరిని ఒకే సమాధిలో సమాధి చేయబడెను.

వీరి శేష విషయములను తర్వాత ప్రస్తావింతును. ఇన్ షా అల్లాహ్.


**నూరుల్ ఇస్లాం**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలియజేసినాడు, అల్లాహ్‌ను ఆరాధించుము, అతనికి భాగస్వామిగా ఎవరిని చేర్చకుము. తల్లిదండ్రుల పట్లను, బంధు మిత్రుల పట్లను, అనాథల పట్లను, పేదల పట్లను, బంధువులైన పొరుగు వారి పట్ల, బంధువులు కాని పొరుగు వారి పట్లను, మీ సహవాసము నందున్న వారి పట్లను, బాటసారుల పట్లను, మీ అధీనములో ఉన్న వారి పట్లను, మిక్కిలి దయతో ప్రవర్తించుము. నిశ్చియముగా అల్లాహ్ గర్విష్ఠుడిని, దాంభికుడిని ఇష్టపడడు. (అన్నిసా:37)

మనము పాటిస్తున్న ఇస్లాం ధర్మము అన్ని విధాలుగా సంపూర్ణమైనది. ఈ మహత్తర ధర్మము బోధనల సారంశమును తెలియపర్చినచో వాటిని అల్లాహ్ హక్కులను, అతని ప్రాణ కోటి హక్కులను చెల్లించుటగా చెప్పుకోవచ్చును. అంతేగాకా పవిత్ర ఖుర్ఆన్‌లో ఎంత స్పష్టముగా, సౌందర్య వంతముగా దేవుని దాసుల హక్కులను చెల్లించుమని పేర్కొనిన ఆదేశాలన్నింటిని సమగ్రముగా, సంక్షిప్తముగా పై సూక్తిలోనే అల్లాహ్ తాలా తెలియపర్చాడని మనకు తెలుస్తుంది.

నేటి కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ సులక్షణాలతో, ఆచరణలతో కేవలం మనవ సేవ చేయడమే గాకుండా తమ జీవితమునంతయు మానవ జాతి మనుగడ కొరకు అంకితం చేసిరి. పైగా ఎలాంటి జాతి, మత భేద, భావాలు లేకుండా ఎల్లవేళల మానవ జాతి సేవలో లీనమైపోయారు. తమను విశ్వసించే వారికి కూడ ఈ బోధనలను అనుసరించవలెనని ఈ విధముగా హితోపదేశం చేసిరి:

"మానవ జాతి పట్ల సానుభూతి చూపవలెను అనునదే మన ముఖ్య సూత్రము. ఒకవేళ మనలో ఒక వ్యక్తి ఒక హైందవుని గృహము కాలిపోవడంను చూసి కూడ ఆ మంటలు ఆర్పుటకు త్వరగా వెళ్లనిచో అతడు నా వర్గీయులకు చెందిన వాడు కాదని నేను నిశ్చయముగా తెలుపుచున్నాను. ఒక క్రైస్తవున్ని ఎవరైన హత్య చేస్తుండగా ఒకవేళ నా శిష్యులలో ఒకరు చూసి అతనిని కాపాడుటకు వెళ్ళనిచో అతడు నా సమాజంలోని వాడు కాదని నేను మరల నిశ్చయముగా తెల్పుచున్నాను. ...... నేను ప్రమాణ పూర్తిగా నిజము చెప్పుచున్నాను. నాకు ఏ జాతి పట్ల ద్వేషము లేదు. సాధ్యమైనంత వరకు నేను వారి సిద్ధాంతాలలో మార్పును ఆశిస్తున్నాను. ఒకవేళ ఎవరైన నన్ను దూషించినను నేను కేవలం దేవుని ఆస్థానంలోనే పిర్యాధు చేయుదును గాని నేను మరే న్యాయ స్థానమును ఆశ్రయించను. దానికి తోడుగా మానవజాతి పట్ల సానుభూతి చూపడం నా బాధ్యత.

(సిరాజే మునీర్, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 28)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అహ్మదియ్య పరంపరలో చేరుటకు రూపొందించిన పది బైఅత్ నిబంధనలలో ఒకటి **"మానవ జాతి మనుగడ కోసం పాటుపడుదును"** అని కూడ గలదు. వారు (అ) బైఅత్ నిబంధనలలోని 9వ నిబంధనలలో ఈ విధముగా పేర్కొనిరి:

"కేవలం అల్లాహ్ ప్రీతి కోసమే మానవ జాతి పట్ల సానుభూతిని చూపెదను, అంతేగాకా దేవుడు ఇచ్చిన శక్తి సామర్థ్యాలన్నింటిని సాధ్యమైనంత వరకు మానవ జాతికి ప్రయోజనం చేకూర్చుటకు మాత్రమే ఖర్చు చేయుదును".

(ఇష్తిహార్, తక్మీల్-ఏ- తబ్లీఘ్ జనవరి 12, 1889).

అదే విధముగా వారు (అ) భారత దేశములో గల రెండు పెద్ద పెద్ద మతాలను అనగా హైందవులను, ముస్లింలను ఉద్దేశించి తమ పుస్తకము పైఘామ్-ఏ-సులహ్ (శాంతి సందేశం) లో ఈ విధముగా తెల్పిరి: "మనం నిష్కల్మశమైన మనస్సుతో, సత్సంకల్పముతో పరస్పరం సోదరుల వలె మెలుగ వలెను. అంతేగాకా ధార్మిక, ప్రాపంచిక కష్ట సు:ఖాలలో ఒకరికొకరం సానుభూతితో సహకరించు కోవలెను. ఇతరులను తమ శరీర భాగాలుగా భావించి పరస్పరం సానుభూతి చూపించుకోవలెను. ఓ దేశ ప్రజలారా! సానుభూతిని బోధించని ఏ ధర్మము కూడ ధర్మమనిపించుకోదు. సానుభూతి స్వభావం లేని వ్యక్తి మానవుడే కాదు." (పైఘామ్-ఏ-సులాహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 439)

ప్రాణుల పట్ల సానుభూతి చూపడంలో మన ప్రియతమ నాయకులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కన్న ముందు ఉండేవారు. వారిని గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలుపెను. **లఖద్ జఅకుం రసూలున్ మిన్ అన్ ఫుసికుం అజీజున్ అలైహి మా అనితుం హరీసున్ అలైకుం బిల్ మోమినీన ర ఊఫున్ రహీం.** ( సురహ్ తోబా: సూక్తి 128).

అనగా నిశ్చయముగా మీలో నుండే మీ వద్దకు ఒక ప్రవక్త వచ్చాడు. మీరు పడే ఇబ్బందులను చూసినచో అతని బాధ కల్గును. అతడు మీ శ్రేయస్సును ఆశిస్తున్నాడు. విశ్వాసుల కొరకు అపార దయామయుడు. పరమ కారుణ్య మూర్తి.

వారి సల్లల్లాహు అలైహి వసల్లం గారి సానుభూతిని సుగుణమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. "ఒక వ్యక్తి దేవుని అనుగ్రహంనకు అనుగుణముగా నడుచుకున్నప్పుడు మాత్రమే అతనికి ఆకర్షించు గుణంను, విశ్వాస పటిష్ఠతలను ఇవ్వబడుతాయి. తద్వార ఆ వ్యక్తి దైవ శక్తికి మారు పేరుగా నిలుస్తాడు. ఆ తరువాత మానవుల పట్ల సానుభూతి చూపుతూ, వారి శ్రేయస్సు కోసం పరితపించును. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయంలో ప్రవక్తలందరి కన్న అధికముగా పరితపించె వారు. అందుకోసమే వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల బాధలను చూసి తల్లడిల్లిపోయే వారు." (అల్ హకం, జులై 24, 1902)

సానుభూతి లక్షణం ను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని ఉపదేశములను నేను మీ ముందు ప్రవేశపెట్టెదను. వారు (అ) ఇట్లు తెల్పిరి: "ఈ విషయంలో నా స్థితి ఎలా ఉండుననగా, ఒకవేళ ఎవరైన బాధతో తల్లడిల్లుచున్నచో ఆ సమయంలో నేను నమాజ్ సల్పుచున్నను, వారి ఆవేదన నాకు వినిపించినచో నా ద్వార వారికి ప్రయోజనం చేకూరునని తెలిసినచో నేను ఆ నమాజ్‌ను నిలిపి వేసి అతనికి సహాయాన్ని అందించేదను. పైగా సాధ్యమైనంత వరకు అతని పట్ల సానుభూతి చూపెదను. ఒక సోదరుడు బాధలో ఉన్నప్పుడు అతనికి సహాయం అందించక పోవడం నిజముగా శోచనీయం. ఒకవేళ అతని కోసం నీవు ఏ సహాయం చేయకున్నచో చివరికి అతని కోసం దుఆ అయినా చేయుము. మన వారి విషయంలోనే గాకా పొరుగువారి పట్ల, హైందవుల పట్ల కూడ సులక్షణాలతో వ్యవహరించుము. వారి పట్ల సానుభూతి కనబర్చుము. ఏ మాత్రం నిర్లక్ష్య దోరణి వహించకూడదు. "

(మల్ఫూజాత్, సంపుటి 1, పుట 305,)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి:

" ఈ సులక్షణాలే మన ప్రగతికి సోపానం. నా దృష్టిలో దాసుల హక్కులను చెల్లించు ఈ అంశమే దైవ హక్కులు చెల్లించుటలో దృఢత్వమునిచ్చును. మానవ సమాజంతో సులక్షణంగా నడుచుకునే వ్యక్తి విశ్వాసాన్ని, అల్లాహ్ తాలా ఎన్నడు వృథా చేయడు. మానవుడు దేవుని ప్రసన్నత కోసం ఒక సత్కార్యము చేసినప్పుడు, తన బలహీన సోదరునికి సహాయమును అందించినప్పుడు, అతనిలో గల స్వచ్ఛత వలన అతని విశ్వాసం మిక్కిలి పటిష్ఠతకు చేరును. కాని కేవలం ప్రదర్శనల కోసం, పొగడ్తల కోసం ఉత్తమముగా వ్యవహరించినచో ఆ వ్యవహారము దైవ ప్రీతిని పొందలేదు. వారిలో స్వచ్ఛత లేనందున ఆ కార్యము వారికి ఎలాంటి ప్రయోజనంను చేకూర్చదు. ఈ విధముగా అనేక మంది సత్రాలను నిర్మించుతారు, కాని వాటి వెనుక గల ఉద్దేశం కేవలం తమను తాము కీర్తింప జేసుకోవడమై యుండును. ఒకవేళ మానవుడు అల్లాహ్ తాలా ప్రీతి కోసం ఎంత చిన్నటి సత్కార్యము చేసినను అల్లాహ్ తాలా ఆ సత్కార్యమును వృథా చేయడు. పైగా అందుకు తగిన ప్రతిఫలమును కూడ అందించును."

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ਖ਼ਾਦੀਯਾਨ
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 03 DEC 2020 Issue No. 49.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

(2వ పేజి తరువాతత)

లా తస్రీబ అలైకుముల్ యౌమ్ (యూసూఫ్:93) అని వారిని క్షమించివేసిరి. ఇది ఎంతటి సుగుణాత్మాక అద్భుతం. ఈ అద్భుతం మరే ఇతర ప్రవక్తలో మనకు కనిపించదు. అల్లాహుమ్మ సల్ల అలా ముహమ్మదిన్ వ ఆలే ముహమ్మద్. (పుట 484)

**మనము ఆ విశిష్టతలను పొందాలని అల్లాహ్ తాలా ఆశించుచున్నాడు.**

పవిత్ర ఖుర్ఆన్‌ను పంపించి మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసి అల్లాహ్ మన నుండి ఆశించునదేమనగా, ప్రపంచంలో ఒక గొప్ప ఆదర్శవంతమైన కరుణామూర్తిని చూపించదలిచినాడు. అందుకే వమా అర్సల్నాక ఇల్లా రహ్మతన్ లిల్ ఆలమీన్ (అన్బియ:108) అని మరియు హుజూర్ (స) అవతరణ ఉద్దేశమును గూర్చి హుదన్ లిల్ ముత్తఖీన్ (బఖ్రహ్:3) అని తెల్పినాడు. ఇవి ఎంతటి గొప్ప లక్ష్యాలనగా, వీటికి ఉదాహరణ మరెక్కడ లభించదు. అందుకోసమే అల్లాహ్ తాలా అన్బియా అలైహిముస్సలాంలో ఉన్నటువంటి వివిధ ప్రత్యేకతలన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిలో ఉండాలని ఆశించెను. అదే విధముగా వివిధ విశిష్టతలు, మహత్యములన్నియు పవిత్ర ఖుర్ఆన్‌లో ఏకం చేయాలని భావించెను. అంతేగాకా వివిధ సమాజంలో ఉన్నటు వంటి ప్రత్యేకతలన్ని కూడ ఈ ముస్లిం సమాజంలో ఏర్పర్చాలని కోరుకొనెను. అలా మనము ఆ మహత్యము లన్నింటిని పొందాలని అల్లాహ్ ఆశించినాడు. ఇక్కడ మరిచిపోలేని మరొక విషయమేమనగా అతడు ఎంత గొప్ప మహత్యములను మనకు అందించాలని ఆశించినాడో అంతకు అనుగుణమైన శక్తి సామర్థ్యములను కూడ మనకు అందించినాడు. ఎందుకనగా ఒకవేళ అతడు ఆ శక్తి సామర్థ్యములను మనకు అందించనిచో మనము ఎట్టి పరిస్థితులలో కూడ ఆ మహత్యములను పొందలేక పోయేవారము. " (పుట 310)

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖాతమున్న బీయ్యీన్ స్థాయి.**

అల్లాహ్ తాలా మనకు ఖాతముల్ మోమినూన్, ఖాతముల్ ఆరిఫైన్, ఖాతమున్నబియ్యాన్ అయినటువంటి ప్రవక్తను అందించి నాడు. ఆపై సమగ్ర గ్రంథమును, సంపూర్ణ గ్రంథమును వారి(స) పై అవతరింపజేసెను. కావున ఈ ప్రవక్తృత్వం ఒకరు గొంతు నలిపి చంపినట్లుగా అంతమొందదు. అలా అంతమొందినచో అది ఘనత గలదని చెప్పుకోలేము. వాస్తవానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రవక్తృత్వం అంతమవడం అనగా స్వాభావికముగా వారిపై ప్రవక్తృత్వపు మహత్యములు అంతమొందినాయి. అనగా ఆధమ్ నుండి ప్రారంభమై మసీహ్ ఇబ్నే మరియం వరకు కొనసాగిన మహత్యములన్నియు, కొందరికి కొన్ని మహత్యములను ఇవ్వడం జరిగింది, మరి కొందరికి మరి కొన్ని మహత్యములను ఇవ్వడం జరిగింది. ఆ మహత్యములన్నింటిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో ఏకీకృతం చేయడమైనది. ఈ స్వాభావిక రీత్యా హుజూర్ (స) ఖాతమున్నబీయ్యాన్‌గా కీర్తించబడ్డారు. అదే విధముగా వివిధ గ్రంథాలలో కొనసాగుచు వస్తున్నటువంటి బోధనలు, ఉపదేశములు, విజ్ఞతలన్నింటిని పవిత్ర ఖుర్ఆన్‌లో ఏకీకృతం చేయడం జరిగింది. ఈ విధముగా పవిత్ర ఖుర్ఆన్ కూడ ఖాతముల్ ఖుతుబ్‌గా కీర్తించబడింది. (పుట 311)

(1వ పేజి తరువాత)

ద్వేషం వలన వారు అవిశ్వాసుల ప్రభావాన్ని ఏ మాత్రం స్వీకరించుటకు అనుకూలముగా ఉండరు. ఈ విషయంలో వారు కఠినముగా ఉంటారు. కాని వాస్తవానికి వారి హృదయాలు కరుణతో నిండి యున్నవి. అందుకోసమే విశ్వాసులు పరస్పరం ప్రేమాను రాగాలతో వ్యవహరించుకొనుచున్నారు. వారు కేవలం దేవుని ప్రీతిని పొందుటకు అతని ఆదేశాను సారమే జిహాద్ చేయుచున్నారు తప్ప వారు ప్రాపంచిక సంపదను పొందుటకు జిహాద్ చేయడం లేదు. ఈ క్రమములోనే వారు అల్లాహ్ సన్నిదిలో రుకూ చేస్తారు, సజ్దా చేస్తారు, మోకరిల్లుతారు, మరియు అతనిని అతని అనుగ్రహమును యాచించెదరు, అనగా వారు ఈ ప్రపంచములో జీవించుటకు ప్రపంచ సంపదను కూడ అతని ప్రీతికి అనుగుణముగా అనుగ్ర హించమని వేడుకొందురు. వారు చేయునట్టి జిహాద్‌కు ఇదే సరైన అర్థం. ఈ భావమే తౌరాత్‌లో కూడ పేర్కొనబడింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంలో చివరి కాలంలో వచ్చునట్టి మసీహ్ సమాజంను గూర్చి ఎంతో స్పష్టముగా ఇంజీల్‌లో కూడ పేర్కొనడం జరిగింది. ఆ సమాజంను గూర్చి ఈ విధముగా తెలుపడమైనది. అది క్రమక్రమముగా పెరుగుతూ ఉంటుంది. తన కాళ్ళపై తాను స్థిరత్వమును కల్గి యుంటుంది. దానిని సాగుచేయువారు అనగా ఆ సమాజానికి సేవ చేయువారు ఈ అభివృద్ధిని చూసి ఎంతో సంతోషించెదరు. ఫలితముగా వారిపై అవిశ్వాసులకు ఇంకా కోపము పెరుగును. కాని అల్లాహ్‌తాలా పట్ల స్వచ్ఛమైన విశ్వాసమును కల్గి యున్నవారికి, అతనితో క్షమాపణలు యాచించువారికి అతడు గొప్ప ప్రతిఫలమును అందించును. మరియు వారికి క్షమాపణలకు చెందిన శుభవార్తను కూడ అందించును. (తర్జుమతుల్ ఖుర్ఆన్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ (రహ్మ) పుట 928)

సయ్యిదిన్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అనుహు ఈ సూక్తిని గూర్చి తెల్పుచూ ఇలా వివరించినారు.

ఈ సూక్తిలో క్రైస్తవులకు భిన్నముగా ఇస్లామీయ భాగమును గూర్చి ప్రస్తావించడం జరిగింది. ఆ భాగం ముహమ్మదీయ్య మసీహ్ సమాజం.

ఈ సూక్తిలో ఈ విషయమును గూర్చి భవిష్యవాణి చేయడం జరిగింది. ఈ భవిష్యవాణి ఇంజీల్‌లోని మతయ్యా భాగం13, సూక్తులు 3-9 వరకులలో తెలుపడం జరిగింది. " విత్తనాలు జల్లువాడు విత్తనాలు జల్లుట ప్రారంభించెను, అతడు విత్తనాలను జల్లునప్పుడు కొన్ని గింజలు దారి అంచులలో పడిపోయెను, పక్షులు వచ్చి వాటిని ఎరుకొని తిన్నవి. కొన్ని బండరాళ్ళ భూమిపై పడినవి. అక్కడ వాటికి సరిపడునంత మట్టి దొరకలేదు, అధికమైన మట్టి లభించనందున అవి వెంటనే మొలకెత్తాయి, కాని సూర్యుని వేడి తట్టుకోలేక వెంటనే మాడిపోయాయి. మరి కొన్ని చెట్లలో పడినవి. ఆ చెట్లు పెద్దవిగా ఎదిగి ఈ మొక్కలను అణిచివేశాయి. కాని కొన్ని మాత్రం సారవంతమైన నేలలో పడడం వలన అవి మెలకెత్తాయి, ఫలాలను ఇచ్చాయి. అందులో కొన్ని 100 రెట్లు, మరి కొన్ని 60 రెట్లు, మరి కొన్ని 30 రెట్లు అధిక దిగుబడినిచ్చాయి. "

పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఈ సూక్తిలో తెలుపబడిని మరో విషయమేమనగా, ముహమ్మదియ్య సమాజంలో వచ్చునట్టి మసీహ్ అనుచరులు కూడ సారవంతమైన నేలలో విత్తబడిన విత్తానల వంటి వారు. అల్లాహ్ తాలా వాటిలో ఎంతటి శుభములను కల్పించుననగా ఒక్కొక్కరి వలన 60 నుండి 100 రెట్ల వరకు ఫలితాలు వెలువడును. కాని ఆ ఫలితాలు త్వరగా వెలువడవు, అవి క్రమక్రమముగా వెలుడును.

(తప్సీరే సఘీర్ పుట 855) .

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz